ప్రజాశక్తి
కృష్ణా
శుక్రవారం
జనవరి - 5
2018
పేజీలు 12




లక్ష్మీకాంతంను సన్మానిస్తున్న మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, పాత్రికేయులు

# పరిహారం ఎప్పుడిస్తారు?

## మంత్రి దేవినేని ఉమాను నిలదీసిన పెనుగొలను రైతులు

**ప్రజాశక్తి-గంపలగూడెం, ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి**

గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన బాధిత మిర్చిరైతులు, కౌలు రైతులు నష్టపరిహారం విషయ మై మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును గురువారం సాయంత్రం ప్రశ్నించారు. గంపలగూడెం మండలంలోని కొణిజర్లలో గురువారం జరిగిన జన్మభూమిలో మంత్రి పాల్గొన్నారు. అదే మండలంలో కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న కౌలు రైతులు, ఎపి కౌలు రైతు సంఘం నాయకులు మంత్రి కాన్వాయ్‌ను ఆపేశారు. తమకు న్యాయం జరిగేలా చూడాలనీ, పరిహారం నేటికీ మంజూరు కాలేదన్నారు. దీనికి మంత్రి బదులిస్తూ ఇంకా పరిహారం ఇవ్వకపోకపోవటానికి కారణం ఎవరని స్థానిక టిడిపి నాయకులను ప్రశ్నించారు. వెంటనే న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. దీనిలో భాగంగానే బాధ్యులుగా భావించి వ్యవసాయశాఖ జెడి, గంపలగూడెం వ్యవసాయశాఖ ఎఒను సస్పెండ్ చేశామన్నారు. ఇదే సమయంలో టిడిపి నాయకులు ఆందోళనకు దిగిన రైతులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఆందోళనలో కౌలు రైతుసంఘం నాయకులు బి.పూర్ణయ్య, డి.నాగరాజు, ఎల్.మురళి, వెంకటేశ్వరరావు, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో మంత్రి ఉమా వాహనాన్ని అడ్డుకుంటున్న రైతులు

జన్మభూమి మూడోరోజైన గురువారం కృష్ణాజిల్లాలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో పింఛన్లు, రేషన్ కార్డుల సమస్యలపై సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. తిరువూరు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిన మరుగుదొడ్లను పూర్తిచేసేందుకు నిధులు విడుదల చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌వి భద్రం, నాయకులు పంతంగి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పేదలు నినాదాలు చేశారు. జన్మభూమి కమిటీలను మార్చటంపై చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డలో సర్పంచ్ పరుచూరి సురేష్ నిరసన తెలిపారు. ఎంపిడిఒ వేదికపై రమ్మని కోరినా ఆయన వెళ్లలేదు. తన మాటకు విలువ లేనప్పుడు ఇంకెందుకంటూ వేదిక కిందనే కూర్చున్నారు. ఆ తర్వాత అధికారులు సరిచెప్పటంతో పైకి వెళ్లారు. కంచికచర్ల మండలం కీసరలో ఆర్‌డబ్ల్యుఎస్, గృహనిర్మాణశాఖ అధికారులు తమకు ఎలాంటి సమాచారం అందించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని

మిగతా 4లో

### - నీటిపంపు కనెక్షన్ ఇవ్వడం లేదని కూరాడ గ్రామస్తుల ఆవేదన

**ప్రజాశక్తి-గుడివాడ**

అయిదేళ్ళుగా ఇంటి పన్నులను వసూలు చేయడంలో అధికారులు తాత్సర్యం చేస్తున్నారని, అదే విధంగా నీటికుళాయి కోసం నగదును డిపాజిట్ చేసినా నేటికి కనెక్షన్ ఇవ్వలేదని గ్రామస్తులు జన్మభూమిలో అధికారులకు మొరపెట్టుకున్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలం విన్నకోట, కూరాడ గ్రామాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గద్దె అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్బంగా గద్దె ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటిని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా బహిరంగ మల,మూత్రవిసర్జనను విడనాడాలని, పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం కూరాడ గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన సభలో గ్రామస్తులు తమ సమస్యలను మొరపెట్టుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో పన్నులను వసూలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని, దీంతో బాకీలు పేరుకుపోయాయని ఆగ్రహం

మిగతా 4లో



కూరాడలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ముందు వాపోతున్న గ్రామస్తులు

# దేశంలోనే అగ్రగామి జిల్లాగా కృషి చేస్తా

## జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

**ప్రజాశక్తి - కలెక్టరేట్**

అన్ని రంగాల్లోనూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే అగ్రగామిగా చేస్తానని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. గురువారం మచిలీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీట్‌ది కలెక్టర్ కార్యక్రమంలో మాట్లాడుతూ అభివృద్ధి రేటులో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని, దేశ వృద్ధి రేటులో 5.61 శాతం, రాష్ట్ర వృద్ధి రేటు 11.07 శాతం కాగా, జిల్లా వృద్ధి రేటు 20 శాతంతో ముందుకు దూసుకుపోతుందన్నారు. ప్రాథమిక రంగంలో వృద్ధి సాధిస్తూ ఆధార్, ఆధారిత ఎరువుల పంపిణీలో జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. చేయూత, అభ్యున్నతి, ఆత్మగౌరవ దీక్ష వంటి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పట్టిసీమ ద్వారా 32 వేల హెక్టార్ల అదనపు భూమిని సాగులోకి తెచ్చామని, ఉద్యానశాఖ ద్వారా 12 వేల హెక్టార్లలో సాగుచేస్తున్నామన్నారు. మూడు వేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాల ద్వారా పాడిపరిశ్రమ, మత్స్యశాఖ ద్వారా 8,08,000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తులు సాధించి జివిఎ పెంపుదలలో పరోక్ష సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గనులు, భూగర్భ శాఖలో 214 శాతం వృద్ధి రేటుతో ముందుకువెళ్తున్నామని, నిర్మాణ రంగంలో 38 శాతం వృద్ధి రేటు నమోదు చేసి ఉద్యోగావకాశాలు కల్పించామని తెలిపారు. ఎరువుల పంపిణీలో ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీలో జిల్లాను దేశంలోనేప్రథమంగా నిలిపి 54 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను ఆదా చేసి ప్రకృతి వ్యవసాయంపై ముందుకువెళ్తున్నామన్నారు. మిషన్ అంత్యోదయలో ఎంపికైన 10 ఉత్తమ గ్రామపంచాయతీల్లో ఆరు గ్రామపంచాయతీలు మన జిల్లాకే రావడం జరిగిందన్నారు. పరిష్కార వేదికలో 45 వేల అర్జీలను నూరుశాతం పరిష్కరించామని, వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతిఒక్కరూ వినియోగించుకునేలా ఆత్మగౌరవ దీక్షలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని, ఉత్సవాల్లో ఒకేరోజున 3.20 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు అయిందన్నారు. జిల్లాలో ప్రతి కుటుంబం రూ.10 వేల ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, 2.27 లక్షల మందిని గుర్తించి రాబోయే సంవత్సరంలోపు ఆదాయం పొందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. 1.39

మిగతా 4లో




# త్వరలో నూతన భవనాలు ప్రారంభం

## విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఎస్.రామకృష్ణారావు

**కృష్ణా ప్రజాశక్తి - మచిలీపట్నం**

కృష్ణా విశ్వవిద్యాలయాల నూతన భవన నిర్మాణాలు త్వరలో పూర్తిచేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని వైస్‌చాన్సలర్ ఎస్.రామకృష్ణారావు తెలిపారు. ఆయన ఛాంబర్‌లో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2008లో నెలకొల్పబడిన కృష్ణా విశ్వవిద్యాలయానికి సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ఈ ఇబ్బందుల నుండి త్వరలో విముక్తి లభిస్తుందన్నారు. రూ.72.86 కోట్లు గ్రాంటు ప్రభుత్వం ప్రకటించగా అందులో రూ.40 కోట్లు మాత్రమే అనుమతులు వచ్చాయన్నారు. ఆ నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. మరో రూ.30 కోట్లు విడుదల చేస్తే విద్యార్థినీ, విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా ఒనగూరుతుందన్నారు. 102 ఎకరాల స్థలానికి సంబంధించి కాంపౌండ్ వాల్ (ప్రహరీగోడ) నిర్మాణానికి ఆరేడు కోట్లు ఖర్చవుతున్నట్లుగా అంచనాలు తయారు చేస్తామన్నారు. భవన నిర్మాణాలకు దాతలు ముందుకొస్తే ఆ నిర్మించిన భవనానికి వారు సూచించిన పేరు పెడతామన్నారు. కృష్ణా యూనివర్శిటీ అంతర్ కళాశాలల యాజమాన్యాలతో ఇప్పటికే సంప్రదించామని తెలిపారు. ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్నారు. మిగతా దాతలు ముందుకొచ్చి ఆదరించాలని కోరారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కూడా దాతలు ముందుకు రావాలని

మిగతా 4లో



సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌చాన్సలర్ ఎస్.రామకృష్ణారావు


సదస్సులో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

## ఫైనాన్షియల్ ప్లానింగ్‌పై అవగాహన

**కంచికచర్ల:** కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫైనాన్షియల్ ప్లానింగ్‌పై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. పుడెంట్ ఎడ్వైజరీ సర్వీసెస్ విజయవాడ బ్రాంచి మేనేజర్ పి అశోక్‌రెడ్డి, ఫైనాన్షియల్ ఎడ్వైజర్ ఎం రాజేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, పోస్టల్ ఆర్డీలు, బంగారంపై పెట్టుబడి, తదితర అంశాల గురించి వివరించారు. పెట్టిన పెట్టుబడికి నష్టం రాకుండా ఎక్కువ లాభాలు వచ్చేవిధంగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని వివరించారు. కళాశాల ఐఓ కె సాయిమనోజ్, ప్రిన్సిపాల్ శశిధర్, అకమిక్ డైరెక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు తప్పనిసరి

**కంచికచర్ల:** బహిరంగ మలవిసర్జన వద్దు అందరూ మరుగుదొడ్లు వాడాలి అనే అంశంపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా గురువారం కంచికచర్లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు శ్రీ అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు సంయుక్తంగా పాల్గొని గ్రామ పురవీధుల్లో మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనందకుమార్, అక్షర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాసరగడ్డ రామారావు, అధ్యాపకులు మురళి, ప్రభాకరరావు, అప్పారావు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)**

ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పబోవని వీరవల్లి ఎస్ఐ నాగదుర్గారావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కోడిపందాలు చట్టరీత్యా నేరం అన్నారు.మండల పరిధిలో ఎవరైనా చట్టాని విరుద్ధంగా పందాలు వేస్తే వారిపైకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందేలు నిలిపడానికి ఎంపిడిఓ, తహశీల్దార్, మండల పశువైద్యాధికారి, పోలీసులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం మండలంలోని గ్రామాల్లో పర్యటించి కోడిపందాలు ఎవరైనా వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. కోడి పందాలు కేసుల్లో ఉన్న పాత నేరస్తులను, అనుమానితులను బైండోవర్ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 20 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు.


ఫ్రెండ్స్ రిక్రియేషన్ కప్పు విజేతలు వీరే

## విజేతలకు బహుమతులు

**జగ్గయ్యపేట:** జగ్గయ్యపేటలో ఉత్కంఠ భరితంగా ఫ్రెండ్స్ రిక్రియేషన్ భూపతి కప్పు షటిల్ విజేతలుగా ఎస్ఎం ప్రసాద్, హనుమంతరావు టీం కప్పు గెలుచుకుంది. బుధ, గురువారాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో రన్నరప్‌గా టీచర్ సాగర్, రమేష్ టీంలు నిలిచాయి. కప్పుని హోమియో వైద్యులు డాక్టర్ కనక లింగేశ్వరరావు గురువారం జరిగిన కార్యక్రమంలో అందచేశారు. కార్యక్రమంలో న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు, ఇమామ్, కనకధార్, రమేష్, పోతురాజు సీతారాములు, రమేష్, ఆర్టిసి నారాయణ, నాగయ్య, అబీద్, రాంబాబు పాల్గొన్నారు.

# మళ్లీ అర్జీలు బుట్టదాఖలేనా?

**ప్రజాశక్తి-ఉంగుటూరు**

ప్రజా సమస్యలు సంగతి పెరుమాళ్ళకెరుక చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో జన్మభూమి-మాఊరు గ్రామసభలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఉంగుటూరు మండలంలో గురువారం మానికొండ, నందమూరు, లంకపల్లి అగ్రహారంలో గ్రామసభలు జరిగాయి. అధికారులు మొదట సిఎం సందేశం తరువాత ఆయా పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు చేయడంతో సమస్యలపై అర్జీలతో గ్రామసభకు వచ్చిన వారికి వినోదం చూపిస్తున్నారు. గతంలో ఇచ్చిన అర్జీల సంగతి ఏమైందో ఏమీ చెప్పరు...కొత్తగా అర్జీలు తీసుకెళ్తే కౌంటర్‌లో అందివ్వాలని అధికారులు చెబుతుండటంతో ప్రభుత్వ పథకాలకు,ప్రజా సమస్యలపై ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చిన వారు ఈసారీ మా అర్జీ బుట్టదాఖలేనా అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మానికొండలో చంద్రన్న బీమా, చంద్రన్న ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఎంపిపి గుడె ఇందిర చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు చేశారు. ఈకార్య క్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్.యుగంధర్, ఎంపిడిఓ పిఎస్ఆర్ ప్రసాద్, గ్రామసర్పంచ్ గోగినేని కృష్ణబాబు,ఎంపిటిసిలు ఎం.జ్యోతి,జె.శివన్నారాయణ,మాజీ జడ్‌పిటిసి వెలమర్తి రాజు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.సామాజిక పింఛన్లకు 38,రేషన్ కార్డుల కోసం 70,ఇళ్ల స్థలాల కోసం 89,ఎన్టీఆర్ గృహాల కోసం 23,ఇతరాలు 11 ధరఖాస్తులు ప్రజల నుంచి అందినట్లు అధికారులు తెలిపారు. నందమూరు,లంకపల్లి అగ్రహారంలో తహశీల్దారు ఎం.శ్రీనివాసు అధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి.డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు,వారి పిల్లలకు చంద్రన్న ఉపకార వేతనాలు,పలు గ్రూపులకు బ్యాంకు రుణాలు వైస్‌ఎంపిపి ఆర్నిపల్లి సింహాచలం చేతులు మీదుగా లబ్దిదారులకు అందించారు.నందమూరులో సామాజిక పింఛన్ల కోసం 15,వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 4,ఎన్టీఆర్ గృహాల కోసం 2,ఇతర సమస్యలపై 2 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈకార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ముత్తవరపు నరసింహారావు,ఎపిఎం కె.విజయ కుమారి ,గ్రామసర్పంచ్ వగలగాని లక్ష్మీ,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు పొట్లూరి గోపీచంద్,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.లంకపల్లిలో వివిధ సామాజిక పింఛన్ల కోసం 7,వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 5,రేషన్ కార్డుల కోసం 5,ఇళ్ల స్థలాల కోసం 3 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఎం.నరసింహారావు ,హౌసింగ్ ఎఈ ఎస్‌వై చౌదరి,గ్రామసర్పంచ్ కె.రత్నమాల, ఎంపిటిసి కె.రజని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో మానికొండ,లంకపల్లి,నందమూరు గ్రామాల్లో మొత్తం 179 స్వయం సహాయక సంఘాలకు రూ.48.31లక్షలు వడ్డీలేని రుణాలు,195 మందికి చంద్రన్న ఉపకార వేతనాలు రూ.2.36లక్షలు,13 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులింకేజి రుణాలు రూ.55లక్షలు అందించినట్లు ఎపిఎం విజయకుమారి వివరించారు.


వడ్డీలేని రుణాలు పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపిపి సింహాచలం

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు


వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న సిఐ, ఎస్ఐ

**కంచికచర్ల:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందేలు, పేకాట, ఇతర అసాంఘీక కార్యకలాపాలు చేపడితే సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ రూరల్ సిఐ ఎఎన్ఎన్ మూర్తి అన్నారు. సంక్రాంతి సందర్భంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే తీసుకునే చర్యల గురించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తయారు చేసిన వాల్‌పోస్టర్లను స్టిక్కర్లను హెచ్చరికల స్టిక్కర్లను గురువారం స్థానిక ఎస్ఐ కె సందీప్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎలాంటి జూదాలు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా అలాంటి వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు చట్టపరంగా తీసుకునే చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ముందస్తుగానే గ్రామాల్లో మైక్ ప్రచారంతో పాటు వాల్‌పోస్టర్లు, స్టిక్కర్లు అంటిస్తున్నట్లు, కావున ప్రజలు వీటిపై అవగాహణ కల్పించుకుని ఏ ప్రాంతంలోఅయినా ఎవరైనా ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం స్టిక్కర్లను ఆటోలకు అంటించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కృష్ణా స్విమ్మర్స్ క్యాలెండర్ విడుదల చేస్తున్న సిఐ

## కృష్ణా స్విమ్మర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

**జగ్గయ్యపేట:** కృష్ణా స్విమ్మర్ల సంఘం జగ్గయ్యపేట వారి నూతన సంవత్సరం క్యాలెండర్‌ని సిఐ జయకుమార్ గురువారం ఆవిష్కరించారు. ఉదయం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ఐ టి శ్రీహరిబాబు, సంఘ అధ్యక్షుడు చెరుకూరి రమేష్, సభ్యులు వై శ్రీనివాసరావు, వాసిరెడ్డి రామ్మోహనరావు, రాటకొండ శ్రీనివాస్, జివి మహేష్, కెఎం స్టాలిన్, వివి ప్రసాద్, ఇంటూరి నాగేశ్వరరావు, యు రామారావు, గింజుపల్లి చందు, పచ్చిపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 9న జరిగే ధర్నా జయప్రదానికి వినతి

**కంచికచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి ఈ నెల 9న నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయలని ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రాజబాబు పిలుపునిచ్చారు. 9న జరిగే ధర్నాను జయప్రదం చేయడం కోసం ఫెన్షన్ సాధన కమిటీ సమావేశం స్థానిక ఎన్‌జిఓ కార్యాలయంలో తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎవి శివారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిపిఎస్ విధానమే ప్రధాన సమస్యగా పోరాటమే ఆయుధంగా అన్ని ఉద్యోగ సంఘాలు ధర్నాలు పాల్గొంటున్నాయన్నారు. ఫెన్షన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు ఎ విద్యాసాగర్ నేతృత్వంలో జరిగే ధర్నాలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓస్ అసోసియేషన్ కార్యదర్శి బిక్షాలు, కోశాధికారి రామకోటయ్య, యుటిఎఫ్ నాయకులు ఫణికుమార్, ఎస్‌టియు నాయకులు బుచ్చిబాబు, ఎపిటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, పిఆర్‌టియు నాయకులు అక్బర్‌బాషా, విక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజబాబు

## ముగ్గుల పోటీలు

**జగ్గయ్యపేట:** పట్టణంలోని 26వ వార్డులో వార్డు కౌన్సిలర్ కటికల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి, సంక్రాంతి క్రీడలను గురువారం నిర్వహించారు. సాంప్రదాయ క్రీడలు, ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్, సైక్లింగ్, స్లోవాకింగ్, కుర్చీలాట పోటీలను నిర్వహించారు. 11వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ చారుగుండ్ల కొండ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు.

## జూలైలో కృష్ణాజలాలను అందిస్తాం: ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట:** ఈ ఏడాది జూలై నెల ప్రారంభంలో జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణాజలాల సాగునీటిని ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ 7వ వార్డు జన్మభూమి గ్రామసభలో చెప్పారు. విద్యానగర్ ప్రాంత వాసులు తమ మంచినీటి కష్టాలపై ఎమ్మెల్యేకు వివరించగా గ్రామసభలో ఆయన స్పందిస్తూ విద్యానగర్ ప్రాంతానికి జగ్గయ్యపేట ఆర్టిసి బస్టాండు ప్రాంతం నుండి పైపులైన్లను ఎంపి నిధులతో ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలను కొత్త రేషన్‌కార్డులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ వార్డు సభలో అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు కొరకూటి సైదులు, కటికల అనిల్, టిడిపి నాయకులు వేదులాపురి సైదా పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే, ఛైర్మన్

## కోర్టు భవనాల పరిశీలన

**జగ్గయ్యపేట:** రూ. 20లక్షల వ్యయంతో జగ్గయ్యపేట కోర్టుల భవన సముదాయంలో ఫస్ట్ ఫ్లోర్‌లో నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని డిజిటల్ విధానంలో జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి వి రామసుబ్రహ్మణ్యం త్వరలో ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం జాకబ్ పలువురు న్యాయవాదులతో కలిసి భవనాన్ని, డిజిటల్ స్క్రీన్‌ని పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాదులు జూనెబోయిన శ్రీనివాసరావు, గుంటక లక్ష్మీనారాయణ, అల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా భావించాలి : ఎమ్మెల్యే

**తిరువూరు :** గెలుపు ఓటములను సమానంగా భావించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగల్గుతారని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, సిఐ సత్యనారాయణలు విద్యార్థులకు సూచించారు. స్థానిక శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల 10వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహిస్తున్న అంతర డిగ్రీ కళాశాలల క్రీడా సంబరాలను వారిరువురు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే, సిఐలు మాట్లాడుతూ ఓడినా ప్రతి క్రీడాకారుడు మరోసారి గెలుపుకోసమే ప్రయత్నించాలే తప్పా నిరాశచెందకూడదన్నారు. ఈసందర్భంగా కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, వైస్‌ఛైర్మన్ నాళ్లా మురళీబాబు తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, క్రికెట్, త్రోబాల్ కోర్టులను ప్రారంభించి ఆయా ఆటలలో స్వయంగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపర్చారు. ఈకార్యక్రమంలో కళాశాల యాజమాన్యంతో పాటు పిడి రంగారావు, పిఈటిలు తిరువూరు, నూజివీడు, మైలవరం నియోజకవర్గాలలోని ప్రభుత్వ, ప్రయివేట్ డిగ్రీ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈపోటీలు ఆరవ తేదీతో ముగియనున్నాయి.

## క్షేత్రస్థాయి పర్యటనకు పాలిటెక్నిక్ విద్యార్థులు

**తిరువూరు :** స్థానిక శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులలో 50 మంది అధ్యాపకులతో కలిసి గురువారం క్షేత్రస్థాయి పర్యటనకు తరలివెళ్లారు. ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలంలో గల కుశల ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి సిలండర్ లైనర్ తయారీ విధానాన్ని తెలుసుకుంటారని ప్రిన్సిపాల్ రంగా నాగేంద్ర బాబు తెలిపారు. ఈపర్యటన విద్యార్థులకు స్వీయ అనుభవంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు తదితరులు క్షేత్రస్థాయి పర్యటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత : ఆర్డీఓ



మాట్లాడుతున్న ఆర్డీఓ సిహెచ్.రంగయ్య

**నూజివీడు:** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని నూజివీడు ఆర్డీవో సిహెచ్‌రంగయ్య అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం డా.ఎంఆర్ ఎఆర్ పిజి కేంద్రం ప్రత్యేకాధికారి ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు అధ్యర్యంలో సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీఓ మాట్లాడుతూ 18 నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటు హక్కు ద్వారా ఖచ్చితమైన మంచి పాలకులను ఎన్నుకోవాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై ఉన్న అపోహలను విద్యార్థులు తొలగించాలని అన్నారు. ఎంవి. బసవేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆయుధం లాంటిదని అన్నారు. దాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం-1,2 విభాగం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.కిషోర్, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌బిఆర్‌సిఈ అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ ఇనుస్ట్రు మెంటేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని అధ్యాపకులు రాజశేఖర్‌రెడ్డికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గౌహతి ఆటోమేటిక్ కంట్రోల్ విభాగంలో మోడల్ బేస్‌డ్ కంట్రోల్ ఆఫ్ రిజోనేటింగ్ సిస్టమ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు గురువారం తెలిపారు. ఇండి యన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గౌహతి ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రభీర్‌కుమార్‌సాహా పర్యవేక్షించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి, ఆర్.ఆంజనేయులునాయక్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు రాజ శేఖర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

## 1150 రోజుకు స్వచ్ఛ చల్లపల్లి

**చల్లపల్లి:** స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం గురువారానికి 1150వ రోజుకు చేరింది. గురువారం స్వచ్ఛ కార్యకర్తలు శివరామపురంలో చెరువుచుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛచల్లపల్లి రథసారధులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## హత్య కేసు నిందితుడి అరెస్ట్

**నూజివీడు:** ఈ నెల 1వ తేదీన ఆగిరిపల్లి మండలం సూరవరం వద్ద ముసునూరు మండల గోపవరంకు చెందిన చాట్రాది లక్ష్మీ (38)ని హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడు జక్కుల ఏసుబాబును ఆగిరిపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేసి విలేకరుల ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హనుమాన్‌జంక్షన్ సిఐ వైవిఎల్.నాయుడు మాట్లాడుతూ చాట్రాది లక్ష్మీ కుమార్తెను ఎం.సూరవరంకు చెందిన జక్కుల ఏసుబాబుకు ఇచ్చి మూడేళ్ల క్రితం వివాహం చేశారు. వారి వైవాహిక జీవితంలో కుమార్తెను వేధించడం పెద్దల సమక్షంలో కాపురానికి తీసుకెళ్లడం జరిగిందని, మళ్లీ అనుమానంతో వేధించడంతో తల్లి, పినతండ్రితో కలిసి గోపవరం వెళ్తుండగా కొమ్మూరు వద్ద మోటారు సైకిల్‌పై ఏసుబాబు వెంబడించి కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయడం వలన లక్ష్మీ మృతి చెందిందని ఫిర్యాదులో పేర్కొ న్నట్లు తెలిపారు. దీంతో నిందితుడిని అరెస్టు రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు. ఆగిరిపల్లి ఎస్ఐ ఎం.లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.


## రేషన్ బియ్యం స్వాధీనం


పట్టుబడిన రేషన్‌బియ్యం

**ఉయ్యూరు :** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని రెవెన్యూ అధికారులు పట్టుకున్న ఘటన ఉయ్యూరులో గురువారం జరిగింది. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఉయ్యూరు పట్టణానికి చెందిన కంతేటి నిరంజనకుమార్ అనే వ్యక్తి వంద కిలోల రేషన్ బియ్యాన్ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు తాండవలక్ష్మి థియేటర్ వద్ద అతనిని పట్టుకుని విచారించారు. రేషన్ బియ్యంగా రెవెన్యూ అధికారులు గుర్తించి అతనిని విచారించగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంచేస్తున్నట్లు ఒప్పుకున్నాడని ఆర్ఐ సుంద రరావు తెలిపారు. కెసిపి వద్ద ఉన్న గోడౌన్‌లో 12.08 క్వింటాళ్ళ, 100 కిలోల బియ్యం మొత్తం 13.86 కిలోల బియ్యాన్ని స్వాధీనంచేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆర్ఐ తెలిపారు. తాండవలక్ష్మి థియేటర్ వద్ద పట్టు కున్న వంద కిలోల బియ్యాన్ని రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షుడు కాగిత కొండ పేరుతో ఉన్న షాపు నుంచి తరలించినట్లు సమాచారం. రాజకీయ నాయకులు జోక్యంతో ఈ విషయాన్ని పక్కదోవ పట్టించి నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

## చెక్కపల్లిలో జన్మభూమి

**ముసునూరు:** మండలంలోని చెక్కపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో జన్మభూమి సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శారద, ముసునూరు మండల ప్రత్యేక అధికారి పి.డి.వెంకటేష్, ఎంపిపి మల్లిపెద్ది విజయ, వైస్ ఎంపిపి చలగుళ్ళ జ్యోతిర్మయి, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గద్దె రఘుబాబు, మోదరమెట్ల సురేంద్ర, సర్పంచ్ డోలా లక్ష్మకాంతం , ఎంపిడిఒ కె.పార్ధ సారధి, తహశీల్దార్ కె.బి.సీతారామ్, ఈఒపిఆర్‌డి .శంకరరావు తదితరులు పాల్గొన్నారు.




మధుర సినిమా

**మచిలీపట్నం**
బృందావన్ : సప్తగిరి
శ్రీ వెంకటేశ్వర : జ్యామంజి
శ్రీ రామ్‌శాంతి : జవాన్
శ్రీ రామరాజు : హలో
సిరిక్రిష్ణ : ఒక్క క్షణం
సిరివెంకట్ : ఎంసిఎ
శ్రీ వినాయక్ : 2 కంట్రీస్
రేవతి : మళ్లీ రావా
మినీ రేవతి : జాలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
శ్రీనటరాజ్ : ప్రోజెక్ట్

**గుడివాడ**
బొమ్మరిల్లు : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
మినీ బొమ్మరిల్లు : మళ్లీ రావా
శ్రీలక్ష్మి : జస్టిస్ లీగ్
భాస్కర్ 70 ఎంఎం : ఎంసిఎ
భాస్కర్ 35 ఎంఎం : ఎంసిఎ
శ్రీరామ్ : ప్రేమిక
శ్రీ బ్రహ్మ : బాలకృష్ణుడు
సింధూర జీ3 : ఎంసిఎ
బాలాజీ : ఆక్సిజన్

**నూజివీడు**
ద్వారకా ఏసి : ఎంసిఎ
తిరుమల ఏసి : హలో
సత్యనారాయణ : ఇఈ
మినీ సత్యనారాయణ: రాజా ది గ్రేట్

**ఆగిరిపల్లి**
అను డీలక్స్ : ఎంసిఎ

**విసన్నపేట**
శ్రీనివాస : హలో
వెంకటేశ్వర : ఎంసిఎ
శ్రీరామ్ : ------

**తిరువూరు**
వెంకట్రామా : ఎంసిఎ
శ్రీకృష్ణా : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
వెంకటేశ్వర : హలో
న్యూప్యాలెస్ : లలిత

**నందిగామ**
శ్రీ లక్ష్మిప్రసన్న : ------
విజయటాకీస్ : ఆక్సిజన్
మయూరి : సీత


**జగ్గయ్యపేట**
కమల : లక్కి
నటరాజ్ : టెన్
సాయికృప : మళ్లీరా..

**చల్లపల్లి**
సాగర్ : -------
కోమలా : హలో
కమల్ : ఎంసిఎ
శ్రీలక్ష్మి : వానవిల్లు

## రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

| | | | |
|---|---|---|---|
| టమాటో | 10 | బీన్స్ | 34 |
| వంకాయ | 17 | కాప్సికం | 42 |
| బెండ | 26 | చింత | 24 |
| పచ్చిమిర్చి | 16 | గుమ్మడి | 15 |
| కాకర | 18 | బూడిదగుమ్మడి | 15 |
| బీర | 24 | ఉసిరి | 36 |
| క్యారెట్ | 35 | గోంగూర | 50 |
| దొండ | 14 | చిలగడదుంప | 20 |
| బంగాళదుంప | 12 | పెండలం | 20 |
| ఉల్లి | 38 | బొప్పాయి | 22 |
| గోరుచిక్కుళ్లు | 20 | వేరుశనగ | 60 |
| దోస | 18 | కొత్తిమీర | 5 |
| పెద్దసొర | 8 | పుదీనా | 2 |
| చిక్కుళ్లు | 30 | మామిడి | 20 |
| చామదుంప | 33 | అరటి | 5 |
| అల్లం | 36 | క్యాలీఫ్లవర్ | 10 |
| వెల్లుల్లి | 52 | క్యాబేజీ | 12 |
| కంద | 24 | మునగ | 10 |
| బీట్రూట్ | 23 | ఆకుకూరలు | 1.50 |
| కీరదోస | 12 | నిమ్మ | 12 |




## కోడి మాంసం ధరలు

| రకం | ధర |
|---|---|
| హోల్‌సేల్ | రూ.95 |
| విత్ స్కిన్ | రూ.170 |
| స్కిన్ లెస్ | రూ.180 |




## కోడి గుడ్ల ధరలు

| | |
|---|---|
| విజయవాడ | రూ. 3.85 |
| హైదరాబాద్ | రూ. 3.90 |
| ప.గోదావరి | రూ. 3.85 |
| తూ.గోదావరి | రూ. 3.85 |
| విశాఖ | రూ. 3.90 |
| చిత్తూరు | రూ 3.88 |
| చెన్నై | రూ. 3.95 |
| నామకల్ | రూ 3.95 |



## బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 3,007(గ్రాము) : 30,070 (10గ్రా)
22 క్యారెట్లు: 2,819 (గ్రాము) : 28,190 (10గ్రా)
వెండి : 39.00(గ్రాము) : 39,000 (కిలో)

అర్హులైన అందరికీ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు వెంటనే మంజూరు చేయాలంటూ సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, కమిటీ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి గురువారం భట్లపెనుమర్రులో జరిగిన గ్రామసభలో ప్లకార్డులు చూపుతూ నిరసన వ్యక్తంచేశారు

# మొదటిపేజీ తరువాయి

## పరిహారం ఎప్పుడిస్తారు?

ఆ గ్రామసర్పంచ్ పరిటాల దివ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. మంచినీరు, నీటి ట్యాంకు సమస్యలను తెలిపినా పట్టించుకోవటం లేదని ప్రత్యేక అధికారికి ఫిర్యాదుచేశారు.

నీటిపంపు కనెక్షన్ ఇవ్వడం లేదని కూరాడ గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా నూతన పంపు కనెక్షన్‌కు డిపాజిట్‌లు చెల్లించినా కనెక్షన్‌లె ఇవ్వకుండా అధికారులు తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులకొకసారి మంచినీటిని అందించడంలో తాత్సర్యం జరుగుతోందని, పంచాయితీ కార్యదర్శిని అడిగితే పైపులు పగిలాయని సమాధానమివ్వడంతో గద్దె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నానని, సమస్యను వెంటనే పరిష్కరిస్తానని కార్యదర్శి కుమారస్వామి పేర్కొన్నారు. వెంటనే కార్యదర్శిని మార్చాలని గద్దె ఎంపిడివో ఎ.వి రమణని ఆదేశించారు. గ్రామస్తులు తామందరం ఇళ్ళ స్థలాలకు లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్థలాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని గద్దె, రావిలు పేర్కొన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జడ్.పి వైస్ ఛైర్మన్ శాయన పుష్పావతి, ఎం.పి.పి కొసరాజు విజయభారతి, తహశీల్దార్ స్వర్ణమేరీ, ఎంఇవో భవిరి శంకరనాధ్, సర్పంచులు పాలేటి నాంచారమ్మ, గోపు సీతాకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశంలోనే అగ్రగామి జిల్లాగా కృషి చేస్తా

లక్షల మంది విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందించి డిసెంబర్ నాటికి ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ఘంటసాలలో 150 అడుగుల బుద్ధవిగ్రహాన్ని ఏర్పాటుచేసి మహాపర్యాయ నిర్యాణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, ఫిబ్రవరి నెలలో విజయవాడలో బుద్ధంశరణం గచ్ఛామి, ఆటపాకలో ఫెలికాన్ ఫెస్టివల్, నాగాయలంకలో పడవల పోటీలు నిర్వహించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న పైలెట్ ప్రాజెక్టులను సోమాలియా, మొరాకో, అమెరికా వంటి దేశాలు ఆసక్తిగా పరిశీలించి ప్రశంసిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఓ జె.ఉదయభాస్కర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంబటి శేషుబాబు, ప్రేమ్‌నాథ్, సీనియర్ పాత్రికేయులు నందం రామారావు, కె.వి.కృష్ణారావు, కృష్ణప్రసాద్, వినయ్‌కుమార్, కె.శ్రీను, కె.జాకబ్, ఎస్.ప్రసాద్, ఫయాజ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్‌ను ఘనంగా దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

## త్వరలో నూతన భవనాలు ప్రారంభం

పేర్కొన్నారు. దేశంలో ఉన్న 700 యూనివర్శిటీల్లో కృష్ణా విశ్వవిద్యాలయం 158 నుండి 200 ర్యాంకు మధ్యలో ఉందన్నారు. యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ క్రీడలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇక్కడ జరిగిన క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు మరిన్ని చోట్ల పాల్గొని విజయవంతంగా ముందుకు సాగుతున్నారన్నారు.

## మైనార్టీ కవిత్వ పుస్తకావిష్కరణను అడ్డుకోవటం దారుణం

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

మైనార్టీ కవిత్వ పుస్తకావిష్కరణను అడ్డుకోవడం తెలుగుదేశం వారికి తగదని దీనిని సిపిఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు ఖండించారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో ఏర్పాటుచేసిన పుస్తక మహోత్సవంలో మైనార్టీ రచయితలు రాసిన కవితల పుస్తకావిష్కరణను అడ్డుకున్న తెలుగుదేశం వారి నిరంకుశ పోకడలు దారుణమని పేర్కొన్నారు. ఈ పుస్తక మహోత్సవంలో 35 మంది మైనార్టీ రచయితల కవితల సంపుటి 'మొఖామి' పుస్తక మహోత్స వంలో పుస్తకావిష్కరణ చేయడానికి వచ్చిన ప్రముఖ సాహితీవేత్త స్కైబాబాను అడ్డుకొని పుస్తకావిష్కరణ రద్దు చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల పట్ల తెలుగుదేశం పార్టీ వైఖరి ఇలాంటి చర్యతో తేటతెల్లమైందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బిజెపితో జతకట్టి మతసామరస్యం కాపాడటంలో విఫలమైందన్నారు. రాజమండ్రిలో బహుజాన్ హత్య తీవ్రమైందన్నారు. పుస్తక మహోత్సవంలో ఎవరైనా తమ రచనలను ఆవిష్కరించుకోవచ్చన్నారు. అలాంటిది దీన్ని అడ్డుకోవడం ప్రాంతీయ సమానత్వానికి, లౌకితత్వానికి మచ్చగా పేర్కొన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాల్సి ఉండగా తెలుగుదేశం పార్టీ వారు నిరంకుశ పోకడలకు పోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు చేశారు.

# భట్లపెనుమర్రులో ప్లకార్డులతో సిపిఎం నిరసన

**ప్రజాశక్తి - మొవ్వ**



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

అర్హులైన అందరికీ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు వెంటనే మంజూరు చేయాలంటూ సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, కమిటీ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి గురువారం భట్లపెనుమర్రులో జరిగిన గ్రామసభలో ప్లకార్డులు చూపుతూ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు గ్రామ సభలు పార్టీ ప్రచారాలకే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. దాదాపు 300 మంది నివేశన స్థలాలకోసం ఆందోళన చేశాం, ఇంత వరకు పరిష్కారం కాలేదని, 27మంది ఉపాధికూలీలు పనిచేసి నెలలు గడుస్తున్నా వారికి అందాల్సిన కూలీ అందలేదన్నారు. గ్రామ ప్రముఖులు డాక్టర్ గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూచిపూడి-ఐనపూడి ఆర్‌అండ్‌బి రోడ్డు, కూచిపూడి-బార్లపూడి వయా భట్లపెనుమర్రు లింకు రోడ్డు పూర్తిగా శిథిలంకావడంతో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిధులు లేవంటూ దాటవేస్తున్నారని ఎంతో ఆర్భాటంగా రైతు రుణమాఫీ బాండ్లు ఇచ్చారుగాని, ఇంత వరకు బ్యాంకులకు బాకీసొమ్ము రాక రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. అప్పులు చేసి ఇళ్ళు కట్టుకున్నారు, వారికి బిల్లులు మంజూరులో కూడా స్పష్టత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం కొత్తగా మంజూరైన తొమ్మిది రేషన్‌కార్డులు పంపిణీచేసి ఏడుగురు గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి బార్లపూడిలో జన్మభూమి నిర్వహించి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాసరావు, ఎంపిపి కిలారపు మంగమ్మ, గృహనిర్మాణశాఖ డిఇ రమేష్‌బాబు, తహశీల్దార్ రామ్‌నాయక్, ఎంపిడిఓ వి.ఆనందరావు, సర్పంచ్ కె.దయాకర్, ఎంపిటిసి సిహెచ్.బేబి సరోజిని, మాజీ సర్పంచ్ గొట్టిపాటి వెంకట్రావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కటారపు గోపాల్

**నందిగామ** :సుబాబులు రైతాంగ సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిమ్‌లు విమర్శించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎఎంసి గుర్తించిన వే బ్రిడ్జి దగ్గర సుబాబులు కర్రను కొనుగోలు చేయాలని డిమాండ్ చేయాలన్నారు. సుబాబులు కర్ర కొనుగోలు చేయాలని కోరుతూ నందిగామ ఎఎంసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించుకొనే విధంగా జిఓ నెం. 143 తీసుకురావటంతో దానిని అడ్డు పెట్టుకుని పేపరు కంపెనీలు ప్రకాశం జిల్లాలో రూ.400 ధర తగ్గించి 4 వేలకు కొనుగోలు చేసి రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది చాలదనన్నట్లుగా జిఓ నెం. 493 తెచ్చి ప్రైవేటు ట్రేడర్స్‌కు అనుమతి ఇచ్చారని విమర్శించారు. రాష్ట్రం మొత్తం ఒకే ధర అమలు జరుపుతాం, 143, 493 జిఓలు రద్దు చేస్తామని, 4600 లకు కొనుగోలు చేపిస్తాం, సుబాబులు బకాయిలు సిఎం ఎఫ్ నుండి 3వ వంతు చెల్లిస్తాం అని చెప్పి నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనేక సమావేశాలు జరిపి సరైన నిర్ణయం తీసు కోకుండా కాలయాపన చేస్తుందన్నారు. కర్ర కొనుగోలు అమ్మకాలపై మార్కెట్ శాఖ పూర్తి స్థాయి పర్యవేక్షణ చేసి సుబాబులు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సుబాబులు రైతులు సమస్యల పరి ష్కారం కోసం శు క్రవారం నందిగామ ఎఎంసి కార్యాల యం వద్ద జరిగే ధర్నాకు రైతులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు బచ్చలకూర లాజరు, భండారు వినాయకరావు పాల్గొన్నారు.

## కొత్త జన్మభూమి కమిటీపై ఉత్కంఠ?

**ప్రజాశక్తి - మొవ్వ**

నూతనంగా ఏర్పాటు చేయనున్న మండల, గ్రామస్థాయి జన్మభూమి కమిటీల్లో ఎవరుండాలనే విషయమై మొవ్వ మండలంలో ఇప్పటి నుంచే పైరవీలు సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో కీలకపాత్ర వహించనున్న ఈ కమిటీల ఎంపికలో గ్రూపు విబేధాలు, సామాజిక వ్యత్యాసాలు పొడచూపకుండా చాలా సున్నితంగా ఎంపికచేస్తే పార్టీ పటిష్టత కూడా పెరుగుతుందని, లేదంటే నివ్వురు గప్పిన నిప్పులా కొనసాగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొన్ని గ్రామాల్లో పార్టీకి అంకితభావంతోను, బాధ్యతగాను వ్యవహరించేవారిని సంప్రదించకుండా వారి అనుచరులకు స్థానం కల్పించుకుంటున్నారనే అసంతృప్తులు జన్మభూమిలో బహిర్గతమవుతున్నాయి. అధినాయకులు కల్పించుకుని అసమ్మతి సెగలపై నీళ్ళు చల్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఆయా కమిటీలను కలెక్టర్ ఆమోదానికి పంపినట్లు ఎంపిడిఓ వి.ఆనందరావు తెలపటం గమనార్హం.

## రావిరాలలో సర్వే

**జగ్గయ్యపేటరూరల్**: మండలంలోని రావిరాల గ్రామంలో గురువారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిబ్బంది భూకంపాలు, వివిధ పరిస్థిలును యంత్ర పరికరాల ద్వారా రావిరాల గ్రామ పరిసర ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని భూకంప పరిస్థితులను తెలుసుకునేందుకు తాము సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

## అలరించిన నృత్యం


**జగ్గయ్యపేటరూరల్**: మండలంలోని జయంతిపురం గ్రామంలో గురువారం 5వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుగాలి మహిళలు సంప్రదాయ వస్త్రాలను ధరించి జన్మభూమిలో ఆకట్టుకున్నారు. అనంతరం వారి యొక్క సంప్రదాయ నృత్యాలను అధికారులు, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌ను ఆకట్టుకోగా వీరి నృత్యానికి మంత్ర ముగ్ధులైన ఎమ్మెల్యే, అధికారులు సైతం వీరితో కలిసి నృత్యాలు చేశారు.

# విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి : కాకొల్లు

**గుడివాడ** : ఉన్నత విద్యాభ్యాసానికి, విద్యార్థి ఉన్నతికి తొలి మెట్టయిన పదవ తరగతిని సునాయసంగా అధిగమించాలంటే స్టడీ మెటిరియల్ అవసరం చాలా ఉందని ఐ.ఎఫ్.ఎస్ కాకొల్లు భస్మాకరరావు అన్నారు. గురువారం స్థానిక ఎ.జి.కె మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జైభీమ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 390మంది ఎస్.సి.,ఎస్.టి విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాకొల్లు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాటి విశాలి, అసోసియేషన్ అధ్యక్షులు అద్భుతరావు, ప్రధాన కార్యదర్శి కాంద్రు జయరాజు, కోశాధికారి వీరాచారి, సభ్యులు కృష్ణారావు, ఎ.జి.కె పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వై రత్నారావు, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# పురిటిగడ్డలో అధికారుల నిలదీత

**ప్రజాశక్తి-చల్లపల్లి**



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మండల పరిధిలోని పురిటిగడ్డలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఆద్యంతం అధికారుల నిలదీత, సర్పంచ్ నిరసనల మధ్య సాగింది. పురిటిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభను ఎంపిడిఓ పి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పరుచూరి సురేష్‌ను వేదికపైగా ఆహ్వానించగా ఆయన వచ్చేందుకు నిరాకరించారు. జన్మభూమి కమిటీలను పాతవాటిని కొనసాగించాలని కోరినా పట్టించుకోకుండా మార్చారని నిరసన వ్యక్తంచేశారు. సర్పంచ్‌గా తన అభిప్రాయానికి విలువలేని చోట వేదికపైన కూర్చుని ఏమి చేయాలని ప్రశ్నించి గ్రామస్తులతో కలసి సభలో కూర్చున్నారు. అనంతరం జరిగిన సమీక్షలో భాగంగా వెలుగు ఎపిఎం పోలయ్య మాట్లాడుతూ గ్రామంలో 350 పండ్ల మొక్కలు నాటించి పెంచుతున్నట్లు చెప్పగానే గ్రామస్తులు మొక్కలు ఎక్కడ సారు అని ప్రశ్నించారు. అధికారులు నాటించి పెంచుతున్నట్లు చెబుతున్న మొక్కలు ఎక్కడున్నాయో చూపించాలని గ్రామస్తులు పట్టుబట్టారు. దీంతో కొద్దిసేపు సభలో గందరగోళం నెలకొంది. అసలు మొక్కల సంరక్షణే జరగలేదని ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపిడిఓ మాట్లాడుతూ సత్వరం మొక్కలు పునరుద్ధరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చల్లపల్లి-నడకుదురు రహదారిని డబుల్‌లైన్ చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో చనిపోయినవారికి సైతం పింఛన్లు వస్తున్నాయని కొందరు ప్రస్తావించగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ అధికారులకు సూచించారు. తొలుత ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు), జెడ్పీటీసీ పైడిపాముల కృష్ణకుమారి, మండల ప్రత్యేక అధికారి పి.సురేష్, తహశీల్దార్ బి.బిక్షారావు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఆకుల సాంబశివరావు, వీఆర్వో తూము వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# 6,7 తేదీల్లో యువ కెరటాలు : మంత్రి రవీంద్ర



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

రాష్ట్రంలో ఎక్కడా నిర్వహించని విధంగా యువ కెరటాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం హిందూ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6,7 తేదీల్లో యువకెరటాలు 2018 కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. పండుగలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. నాలుగు సంవత్సరాలుగా యువ కెరటాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది హిందూ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు విద్య, వైజ్ఞానిక, సృజనాత్మకత వెలికితీసి వారికి స్ఫూర్తిని కలిగించే విధంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. బందరు యువత అందరినీ ఒకేచోట చేర్చి కనివినీ ఎరుగని రీతిలో యువతరం అభ్యున్నతికి, బందరు నవనిర్మాణానికి ఈ యువకెరటాలు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 6వ తేదీ పాఠశాలల విద్యార్థుల కోసం, 7వ తేదీ కళాశాలల విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, క్విజ్, లఘునాటికలు, ఉత్తేజ ప్రంగాలు, ప్రఖ్యాత కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 6వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రారంభ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, సాంఘిక సంక్షేమశాఖామంత్రి నక్కా ఆనందబాబు, ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు పాల్గొంటారన్నారు. సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, కెరియర్ గైడెన్స్ విడియాల చక్రవర్తి వారిచే విద్యార్థులు-నిర్బంధ విద్య అంశంలో ప్రసంగాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు గ్రూప్ సోలో డ్యాన్స్‌ల్లో పోటీలు ఉంటాయన్నారు. 70 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. 7వ తేదీ జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, ప్రముఖ మోటివేటర్ బి.ఆర్.షఫీ పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటల నుండి జరిగే కార్యక్రమాల్లో రవాణా శాఖామంత్రి అచ్చెన్నాయుడు, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారన్నారు. పాడుతాతీయగా, బోల్‌బేబీ బోల్ కార్యక్రమం విన్నర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ప్రముఖ సినీనటులు కృష్ణ కుమార్తె మంజుల దర్శకత్వంలో నిర్మించిన మనసుకు నచ్చింది సినిమా ఆడియో రిలీజ్ ఈ వేదికపై జరగనుందని శుభపరిణామమన్నారు. 30 కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు పెద్దఎత్తున వేదికలు, లేటెస్ట్ సౌండ్ సిస్టమ్, ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్ స్టాల్ ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలను యువత అందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక అంశాలపై యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా ఇదొక చర్చావేదిక కాగలదని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, నారగాని ఆంజనేయప్రసాద్, గనిపిశెటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రెవరెండ్ ఫాదర్ ఇన్నయ్య

## ఆదర్శనీయులు జోసఫ్ తంబి

**ప్రజాశక్తి-ఉంగుటూరు**

బ్రదర్ జోసఫ్ తంబి తన సేవా కార్యక్రమాలతో అందరికీ ఆదర్శంగా నిలిచారని జానంపేట విజ్ఞాన నిలయం ప్రెసిడెంట్ రెవరెండ్ ఫాదర్ ఇన్నయ్య పాలిశెట్టి అన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి 73వ వర్ధంతి మహోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని పెదఅవుటపల్లి తంబి ఆలయ ప్రాంగణంలో పతాకావిష్కరణ చేసి గురువారం సాయంత్రం నవదిన జపాలు కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి, దివ్యబలిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబి చేసిన సువిశేష బోధనలు అందరినీ అకట్టుకునేవన్నారు. ఆయన గడిపిన సామాన్య జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈకార్యక్రమంలో తంబి ఆశ్రమం రెక్టర్ రెవరెండ్ పాదర్ దేవదాసు దుగుట, పాదర్ ఇన్నబాబు పొలిమరశెట్టి, పాదర్ జోసఫ్ పాలడుగు,సంఘపెద్దలు,సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జవాబుదారీగా పాలన : మంత్రి

**మచిలీపట్నం :** తమ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పట్టణ పరిధిలోని 9,10,11,12,13 వార్డుల్లో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. 9,12 వార్డుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ అందరూ సంతోషంగా ఉంటే అదే అసలైన జన్మభూమి అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.విజయ, ఆర్‌డిఒ జె.ఉదయభాస్కర్, మండల ప్రత్యేకాధికారి పి.వి.రమేష్‌కుమార్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పి.కాశీవిశ్వనాథం, కమిషనర్ ఎం.జస్వంతరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రిక, కౌన్సిలర్లు గౌసియాబేగం, లోగిశెట్టి వెంకటస్వామి, మొవ్వ పార్వతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్లపై పలువురు ఉద్యోగుల సస్పెండ్

**పెడన :** పెడన పురపాలక సంఘం పరిధిలో అక్రమ లేఅవుట్లకు సంబంధించి ఇక్కడ పనిచేసిన పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 2015లో పెడన పురపాలక సంఘ పరిధిలో అక్రమ లేఅవుట్లపై వైసిపికి చెందిన ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, కౌన్సిలర్ కటకం ప్రసాద్ తదితరులు అక్రమ లేఅవుట్లకు సంబంధించి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదుచేశారు. విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి మున్సిపల్ కమిషనర్ బి.సంగీతరావు, మన్నం గోపాలరావు, జూనియర్ అసిస్టెంట్ ఎం.వినోద్‌కుమార్, టిపిఎస్ గల్లా గోవిందకుమారి, టిపిబిఒ పడమట వెంకటేశ్వరరావు, టిపిఎస్ కె.హరిప్రసాద్‌లపై క్రైమ్ నెం.1241/వి అండ్ ఇ డి1/2015గా విజిలెన్స్ అధికారులు నమోదుచేశారు. అప్పటి నుంచి ఈ అక్రమ లేఅవుట్లపై విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహించారు. తనిఖీల్లో సర్వే ఆర్ఎస్ నెం.353, 28/11జి, 301/1, 2అండ్3 మరియు 479/6ఎ, ఆర్ఎస్ నెం.479/3,4,5, 482/1బి,3,4లో డెవలప్‌మెంట్ ఛార్జీలు 10 శాతం ఓపెన్ సర్వీస్ ఛార్జీలు మున్సిపాలిటీకి చెల్లించనట్లుగా విజిలెన్స్ నివేదిక రుజువైంది. దీంతో పై వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం జారీచేసింది. అయితే టిపిఎస్ గల్లా గోవిందకుమారి పెడన పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తుండగా మిగతావారు వివిధ పట్టణాలకు బదిలీ అయ్యారు.

## డైరీ ఆవిష్కరణ

**గుడివాడ :** నందమూరి తారకరామారావు క్రీడాప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన 2018నూతన సంవత్సర డైరీను రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. గురువారం జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని మంత్రి కార్యాలయంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతే ధ్యేయం : వంశీ

**ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)**

రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా సిఎం చంద్రబాబు నిరంతర కృషి చేస్తున్నారని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం కోడూరుపాడు, అంపాపురం, బండారుగూడెం, ఎ.సీతారామపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. కోడూరుపాడు గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న ఉపకారవేతనాలు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని



రుణాల చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ

రుణాలు, కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలుగు ప్రభుత్వ పథకాలు, మరుగుదొడ్డి వినియోగం గురించి జరిగిన సందేశాత్మక చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రేమల్లె గ్రామానికి చెందిన తుమ్మల చంద్రశేఖర్‌కు రైతురథం పథకం కింద ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.సత్యనారాయణ,ఎంపిపి తుమ్మల కోమలి,ఎంపిడివో ఆర్.కేశవరెడ్డి,గ్రామసర్పంచ్ వేమూరి అగస్టియమ్మ,ఎంపిటిసి,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అంపాపురంలో జరిగిన గ్రామసభలో అధికారులు,సర్పంచ్ సంజయ్‌కుమార్,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.బండారుగూడెంలో జరిగిన గ్రామసభలో తహశీల్దారు కె.గోపాలకృష్ణ,సర్పంచ్ అబ్బూరి హేమలత,వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఎ.సీతారామపురంలో తహశీల్దారు కె.గోపాలకృష్ణ,సర్పంచ్ కె.శ్రీనివాసరావు,తదితరులు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు.

## కైకలూరు ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలి : కామినేని

**ప్రజాశక్తి-కైకలూరు**

వైద్య సదుపాయాలు కల్పించడంలో కైకలూరు ఆసుపత్రి రాష్ట్రంలోనే ప్రథమంగా రూపుదిద్దుకుని ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య వైద్య విద్యా శాఖమంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం ఆయన నూతనంగా నిర్మిస్తున్న స్థానిక ఆసుపత్రిని ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల సంస్థ ఎస్ఈ కె.శ్రీనివాస్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరో రెండు నెలల్లో నూతన భవనం పూర్తవుతుందని, అన్ని హంగులతో ప్రారంభం కానున్నదన్నారు. 50 పడకల ఆసుపత్రి ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించే అన్ని పిహెచ్‌సిల కంటే కైకలూరు ఆసుపత్రి నూతన హంగులతో ఏర్పడి ఆదర్శంగా ఉండాలని ఆ విధంగా కాంట్రాక్టర్లు పని చేయాలని ఆదేశించారు. కొత్త ఆసుపత్రితో పాటు పాత భవనాన్ని రూ.1.15 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రెండిటిని మార్చి నెలలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయల సంస్థ ఈఈ ప్రవీణ్‌రాజ్, జేఈ కిషోర్, డి.ఈ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎఎంసీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, ముదునూరి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రాధాన్యత : మంత్రి

**కైకలూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సేవే ధ్యేయంగా పని చేస్తోందని, రైతు సంక్షేమమే లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని రామవరంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రుణమాఫీలోనూ ఇచ్చిన హామీ ప్రకారం మూడో విడత నగదును బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు రెండో విడత మూలధనం రూ.3 వేలు వారి ఖాతాల్లోకి వేశారన్నారు. రైతులను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు పట్టిసీమ ద్వారా నీరు అందించగలిగారని లేకుంటే తాగునీరు కూడా ఉండేది కాదన్నారు. రెండేళ్ళుగా కృష్ణాజలాలు లేవని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీరందని దృష్ట్యా ఏర్పడిందన్నారు వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి రెండు పంటలకు తాగు,సాగునీరు అందిస్తామన్నారు. వరహాపట్నం-ఉప్పుటేరు ఆర్ అండ్ బి రహదారికి రూ.15 లక్షలు మరమ్మతులకు కేటాయించామన్నారు. 67 ఏళ్ళలో 550 ట్రాన్స్ ఫార్మర్లు ఉంటే ఈ మూడేళ్ళలో టీడీపీ ప్రభుత్వం 1100 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసిందని, నిరంతర విద్యుత్తును అందిస్తున్నామన్నారు. కాపు కార్పోరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ మట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ బీసీ, ఓసీ కార్పోరేషన్‌లతో పాటు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక చేయూత ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటిసి బొమ్మన బోయిన విజయలక్ష్మి, ఎఎంసీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, ప్రత్యేకాధికారి ఆనందబాబు, సర్పంచి జి. కుమారి, తహసీల్దారు శ్రీనునాయక్, ఎమ్పీఓ దివాకర్, డిఎస్పీ మహేష్, వివిధ శాఖలధికారులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రామవరం మంచినీటి చెరువుకు తాగునీరు నింపేందుకు కలిదిండి మండలం కొండూరు వద్ద పోల్‌రాజ్ కెనాల్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ నిధులు రూ. 38 లక్షలతో పైపులైన్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. దీనిని మంత్రి డా. కామినేని గురువారం ప్రారంభించారు. సంతృప్తి కరంగా సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ సిహెచ్ రామారావు, సర్పంచి జి.కుమారి పాల్గొన్నారు.

## మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**గుడివాడ :** రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరాన్ని పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పిసిసి సభ్యులు గానుగుల వీరవేతాజీ, డిసిసి ఉపాధ్యక్షులు శిష్టా దత్తాత్రేయులు అన్నారు. గురువారం స్థానిక గాంధీ మండపంలో పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గానుగుల, శిష్టా మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీల్లో ధవళేశ్వరం నుండి పోలవరం ప్రాజెక్టు వరకు మహాపాతయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తేదీన పోలవరం వద్ద సత్యాగ్రహం చేపట్టామన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా
శుక్రవారం 5 జనవరి 2018



# కీళ్ల నొప్పులతో అప్రమత్తం

## - నిరంతరం వ్యాయామం, బరువును అదుపు చేయడమే మేలు



ప్రజాశక్తి - నందిగామ

సాధారణంగా ఎక్కువమందికి నిత్యం నరకం చూపిస్తున్న ఆరోగ్య సమస్యలేవీ అని అడిగితే వెంటనే మనం గుండె జబ్బులనో, క్యాన్సర్లనో చెబుతాం. కానీ, నేటి ఆధునికయుగంలో మనిషిని పీడిస్తున్న అతి పెద్ద సమస్య కీళ్ల నొప్పులు. ప్రతిరోజూ ఉదయం వేలాది మంది తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నారు. విపరీతమైన కీళ్ల నొప్పులతో నిద్ర లేస్తున్నారు. మోకీలు మన ఒంట్లో అతి క్లిష్టమైన కీలు. అన్ని కీళ్ల కన్నా పెద్దది మోకీలులో ఏ చిన్న సమస్య తలెత్తినా జీవితం కుంటుపడినట్టే అనిపిస్తుంది. ముఖ్యంగా కీళ్ల అరుగుదల, వాపులు(అర్థ్రైటిస్) మొదలైతే ఆ బాధ వర్ణనాతీతం. సమస్య తీవ్రమైతే అడుగు తీసి అడుగు వేయడమే గగనమైపోతోంది. ఈ నొప్పి శారీరకంగానే కాదు. మానసికంగా కూడా చికాకు. ఆందోళన వంటి ఇబ్బందులను తెచ్చి పెడుతుంది. విజయవాడ, గుంటూరు బోధనాసుపత్రుల్లోని ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స విభాగానికి వస్తున్న వారిలో 70శాతం మంది కీళ్లనొప్పులతో బాధపడే వారు ఉంటున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ నొప్పులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరం.

### అలవాట్లు

పొగాకు, మద్యం మాదక ద్రవ్యాల వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యంగా జీవించాలంటే దినచర్యలో వ్యాయామం తప్పనిసరి. వ్యాయామం చాలా సులభతరమైన ఔషధం. నడక వల్ల కీళ్లకు ఎంతో మేలు చేస్తోంది. 30ఏళ్ల పైబడిన వారంతా వెస్ట్రన్ కమోడ్ వినియోగించడం మంచిది. తరుచుగా కింద కూర్చోవడం చేయకూడదు. ఎక్కువ సమయం నిలబడి ఉండకూడదు. స్థూలకాయం మంచిది కాదు.




### ఫ్లోరైడ్ ఎక్కువైనా ఇబ్బందే..

భూగర్భ జలాల్లో తాగునీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండడం వల్ల అవి తాగిన వారిలో ఎముకల్లో ఫ్లోరైడ్ ఎక్కువగా చేరి పోయి కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తున్నాయి. నందిగామ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో ఫ్లోరైడ్ నీరు తాగి చాలా మంది కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. అదేవిధంగా లింగాలడు, జొన్నలగడ్డ, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాలతో నందిగామ పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రజలు మోకీళ్ళ నొప్పులతో బాధపడుతున్నారు. కండరాల పటుత్వానికి కూడా క్యాల్షియం అవసరం. ఇది తగ్గటం వల్ల నొప్పులు వస్తున్నాయి. అదేవిధంగా చికెన్ గున్యా, డెంగీ బారిన పడిన వారిలో కూడా ఇతరుల కంటే కీళ్ల నొప్పులు ముందుగానే వస్తున్నాయి. పశ్చిమకృష్ణాలో అత్యధిక శాతం మంది కీళ్ల నొప్పుల బారిన పడిన వారు ఉన్నారు.

**మోకీళ్ల అరుగుదల, వాపు సమస్యతో వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కీళ్లు అరగటం వల్ల తలెత్తే మొదటి ఇబ్బంది నొప్పి. ముఖ్యంగా ఏదైనా పని చేసేటప్పుడు లేదా ఎక్కువసేపు కదలకుండా ఉన్నప్పుడు నొప్పి మరింత వేధిస్తుంది. మన మోకీలు ఎముకల చివర్లో మృదులాస్థి(కార్టిలేజ్) అనే సున్నితమైన ఎముక ఉంటుంది. ఎముకల మధ్య మినిస్కస్ అనే దళసరి వాషర్ లాంటి పొర కూడా ఉంటుంది. మృధులాస్తి, మినిస్కస్ పొరలు మన శరీర బరువును, కదలికలు, ఒత్తిడిని ఎప్పటికప్పుడు గ్రహిస్తూ కదలికలు సాఫీగా సాగేలా చూస్తాయి. వయస్సు మీద పడుతున్న కొద్ది మృదులాస్తి క్షీణించడం మొదలవుతుంది. క్రమేపి వాషర్ కూడా దెబ్బతింటుంది. దీంతో మోకీలు కదలినప్పుడు ఎముకలు రెండు ఒకదానికి మరొకటి రుద్దుకొని విపరీతమైన నొప్పికి దారి తీస్తుంది. ఇదే అర్థ్రైటీస్‌కు మూలం.**

### మార్పిడి ఒక్కటే మార్గం కాదు

**డా.ముండ్ర నరసింహారావు, అంకమ్మ గుడి సెంటరు, నందిగామ**



మోకీళ్లు అరిగి పోయి తీవ్రమైన నొప్పులతో బాధపడే వారికి మోకీలు మార్పిడి ఎంతగానో ఉపయోగపడుతుంది. కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ముందుగా మోకీళ్లపై భారం పడేలా చేసే పనులు మెట్లు ఎక్కటం వంటివి చేయకూడదు. అధిక బరువులు తగ్గించుకోవటం, జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. కొన్ని ప్రత్యేక వ్యాయామాలు చేయాలి. తద్వారా కీళ్లు బిగుసుకోవటం తగ్గుతుంది. కదలికలను మెరుగుపరుస్తాయి. అందువల్ల ఫిజియోథెరపీ కూడా చేయించుకోవాలి.

### అదనపు బరువుతో మోకాళ్ల నొప్పులు

అధిక బరువుతో మోకీళ్లు అరిగిపోతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పలు అధ్యయనాల ద్వారా కూడా తెలుస్తోంది. బరువు పెరిగిన వారిలో మోకీలు బిగుసుపోవడం, పనితీరు తగ్గే ముప్పు ఎక్కువ. అందువల్ల మోకీలు సమస్యలను నివారించుకోవటానికి బరువు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆహారపు అలవాట్లు :** క్యాల్షియం ఎముకల పటుత్వానికి కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్ది క్యాల్షియంతో నిండిన పదార్థాలను తగు మోతాదులో తీసుకోవాలి. ప్రధానంగా పాలు తాగాలి. విటమిన్లు, ఖనిజాలు కల్గిన పీచు పదార్థాలను తీసుకోవాలి. ఎండిన అంజీర, పండ్లు, నారింజ, బెండకాయ, బాదంపప్పు, చేపలు తీసుకోవాలి.

# వ్యాయామంతో శరీరం దృఢత్వం

## జిమ్ సెంటర్ ప్రారంభోత్సవంలో నందిగామ డిఎస్‌పి టి.రాధేష్ మురళి

ప్రజాశక్తి - నందిగామ

వ్యాయా మం ద్వారా శరీర దృఢత్వంతో పాటు మనిషి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని డిఎస్‌పి టి.రాధేష్ మురళీ అన్నారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ద్వారా మంజూరైన రూ.12లక్షలతో వ్యయంతో నందిగామ మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు తంగిరాల ప్రభాకరరావు స్మారక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను డిఎస్‌పి టి.రాధేష్ మురళీ గురువారం ప్రారంభించారు. షటిల్‌కోర్టు, బాక్సింగ్ కోచింగ్ సెంటరు, క్రికెట్ కోచ్ క్యాంపు, పార్కు తదితర ప్రదేశాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన కొద్ది సేపు ఎక్స్‌సైజులు చేశారు. మహిళలకు ఏర్పాటు చేసిన జిమ్‌ను కూడా పరిశీలించారు. మైదానంలో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడారు. వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని రోజంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. నిత్యం వాకింగ్, వ్యాయామం చేయాలని కోరారు. జిమ్ చేయడం ద్వారా బాడీ ఫిట్‌నెస్ పెరుగుతుందన్నారు. రోగాలు దూరమవుతాయన్నారు. శాప్ డైరెక్టర్ బండారు హనుమంతురావు మాట్లాడారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో జిమ్ సెంటరులో అధునాతన జిమ్ ఇన్‌స్ట్రుమెంట్స్ వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శాఖమూరి వంశీధర్, జడ్‌పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, అసిస్టెంట్ కోచ్ అభి, మహిళా జిమ్ కోచ్ అనూష, ట్రైయినర్స్ అదిల్, నాగార్జున, బాషా, కమల్, ఖాశీ విశ్వేశ్వరరావు, దుర్గ, భాను, మోహన్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెసరమల్లి శేఖర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



జిమ్ సెంటరును ప్రారంభిస్తున్న నందిగామ డిఎస్‌పి టి.రాధేష్ మురళీ

# ఆకట్టుకున్న పుస్తక ప్రియుల పాదయాత్ర

## - పెద్ద సంఖ్యలో పాల్గొన్న పుస్తకాభిమానులు, విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్యమైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా గురువారం సాయంత్రం పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుండి స్వరాజ్యమైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ వరకు జరిగింది. ఈకార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, పుస్తకాభిమానులు, విద్యార్థులు, కళాశాల యవత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పుస్తక ప్రియుల పాదయాత్రను ప్రముఖ కవి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఎస్.వెంకట నారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగాయార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలన్నారు. సబ్జెక్టు పుస్తకాలతో పాటు విజ్ఞాన వికాసాన్ని పెంపొందించే పుస్తకాలు కూడా చదవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. పుస్తకాలపై అభిమానాన్ని పెంపొందించే విధంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించడం అబినందనీయమని తెలిపారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గత కొన్ని సంవత్సరాల నుండి జనవరి మొదటి వారంలో పుస్తక మహోత్సవ్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా పుస్తకాలపై యువతకు ఆసక్తి కలిగించే విధంగా పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




పుస్తక ప్రియుల పాదయాత్రలో పాల్గొన్న యార్లగడ్డ, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్,



పుస్తక ప్రియుల పాదయాత్రలో వివిధ కవుల వేషధారణలో విద్యార్థులు

# చాణక్య తంత్ర పుస్తకం ప్రతి ఒక్కరికీ ఉపయోగం

## కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్ ప్రభాకరరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ రచించిన 'చాణక్య తంత్ర' పుస్తకం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా ఉందని జిల్లా మాజీ కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న 29వ పుస్తక మహోత్సంలో పట్టాభిరామ్ రచించిన చాణక్య తంత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈపుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా డాక్టర్ పట్టాభిరామ్ ఎన్నో పుస్తకాలు రచించారన్నారు. ఆయన రచనల ద్వారా ఎంతో మంది ఉత్తేజితులయ్యారని, ఎంతో మంది ఉన్నత రంగాలకు వెళ్లారన్నారు. ఇప్పటివరకు యువతకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అనేక రచనలు చేసిన ఆయన మొదటిసారిగా సమాజంలోని ప్రతిఒక్కరికీ ఉపయోగపడే విధంగా చాణక్యతంత్ర పుస్తకరం రచించారని ఈసందర్భంగా పట్టాభిరామ్‌ను అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఎమెస్కో బుక్ సెంటర్ అధినేత విజయకుమార్ మాట్లాడుతూ సమాజంలో వ్యక్తి పరిపూర్ణత సాధించాలంటే సమాజపు మూల తాత్వికధోరణులను అర్థం చేసుకోవాలన్నారు. గతేడాది గాంధీజీ ఆత్మకథ సత్యాన్వేషణ ఆధారంగా డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ మేజిక్ ఆఫ్ మహాత్మా అనే గ్రంథాన్ని రచించారన్నారు. ప్రపంచ సమాజ నిర్మాణంలో చాణక్యుని అర్థశాస్త్రం నిర్వహించిన పాత్ర ఎంత ముఖ్యమైనదో చెప్పడానికి అనేక ప్రపంచ భాషల్లోకి ఆగ్రంథం అనువదించబడటమే నిదర్శనమన్నారు. రాజులు, రాజ్యాలు పోయినా మన చుట్టూ కొత్త వ్యవస్థలు ఏర్పడుతున్నాయన్నారు. ఆ వ్యవస్థలకు చాణక్యుని సూత్రాలు అన్వయింప చేస్తూ ఈగ్రంథరచనను పట్టాభిరామ్ చేశారన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ మాట్లాడుతూ పుస్తకంలో తాను వివరించిన తంత్రాలు, చాణక్యుని రచనల్లో కొన్ని మాత్రమేనన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ పనికి వచ్చేవి తీసుకున్నారన్నారు. మహామహోపాధ్యాయ ఆచార్య పుల్లెల శ్రీరామ చంద్రుడు వ్యాఖ్యాన గ్రంథంలోని శ్లోకాలను తీసుకున్నట్లు తెలిపారు. చాణక్యనీతి, అర్థశాస్త్రం పుస్తకాలు చదువుతుంటే ఇవి వ్యక్తిత్వ వికాసానికి, శిఖర నైపుణ్యాలు పెంపొందించుకోవాడానికి, ఎమోషన్లకు సరైన రీతిలో ప్రదర్శించడానికి దోహదపడే గ్రంథాలన్నారు. ఇలాంటి గ్రంథాలను రాయాలని ప్రోత్సహించిన ఎమెస్కోబుక్ హౌస్ అధినేత దూపాటి విజయకుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో టుబాకో బోర్డు సెక్రటరీ శ్రీధర్, పలువురు పుస్తకాభిమానులు పాల్గొన్నారు.



సివి సాహిత్యవేదికపై పుస్తకావిష్కరణలో పాల్గొన్న శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

### పుస్తక మహోత్సంలో నేడు...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలో శుక్రవారం జరిగే కార్యక్రమాలు

- మధ్యాహ్నం 3 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై " కథ " అనే అంశంపై సదస్సు.
- సాయంత్రం 6 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై ' రసాయన మూలకాల రహస్యాలు, కుప్పిలి పద్మ కథలు ' పుస్తకాలు ఆవిష్కరణ.
- రాత్రి 7 గంటలకు సాహితీ మిత్రులు విజయవాడ వారి ఆధ్వర్యంలో ' ఇంటిపేరు ఇంద్రగంటి ' పుస్తకావిష్కరణ
- రాత్రి 8 గంటలకు సి.వి. సాహిత్య వేదికపై మల్లెతీగ వారి ' లాకర్ నెంబర్ 369 ' పుస్తకావిష్కరణ
- సాయంత్రం 6 గంటలకు పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై క్విజ్ పోటీలు




చాణక్య తంత్ర పుస్తకావిష్కరణలో ప్రభాకరరెడ్డి, ఐఎఎస్ అధికారి శ్రీధర్‌బాబు

## నాల్గోరోజూ ఉత్సాహంగా సాగిన పుస్తక సంబరాలు



పుస్తక ప్రియుల పాదయాత్రను ప్రారంభిస్తున్న సీనియర్ పాత్రికేయులు వెంకటనారాయణ, తదితరులు




మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు బివి.పట్టాభిరామ్

# గ్రంథ పఠనంతోనే వికాసం

## ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

గ్రంథ పఠనం ద్వారానే వికాసం, వివేకం కలుగుతాయనీ, పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ అన్నారు. స్వరాజ్య మైదానంలో విజయవాడలో ఏర్పాటుచేసిన 29వ పుసక సంబరాల కార్యక్రమంలో సి.వి.సాహిత్య వేదికపై గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రయంలో ముఖ్యఅతిథిగా హజరైన ఆయన మాట్లాడారు. శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం సంవత్సరానికి లక్ష కాపీలు అమ్ముడయ్యాయంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏటేటా 300 పుస్తకాలు ప్రచరించడం ద్వారా తెలుగు భాషకు విశాలాంధ్ర ఎనలేని సేవలందిస్తోందన్నారు. పుస్తకాలు చదవటాన్ని పిల్లలకు అలవాటుగా మారేలా పెద్దలు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇంటర్నెట్ సోషల్ మీడియాలో దూసుకుపోతున్న ఈ కాలంలో ప్రచురణకర్తలు ఎంతో సాహసంతో కొత్త పుస్తకాలు వెలుగులోకి తీసుకురావటం అభినందించదగిన విషయమన్నారు. తెలుగు గ్రంథాల ప్రచురణలో విశాలాంధ్ర బుక్‌హౌస్ చాలా పెద్దదన్నారు. సభకు అధ్యక్షత వహించిన శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శనలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సాంస్కృతికశాఖ ద్వారా రూ.50 లక్షలను ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈ ప్రదర్శనలు ఏర్పాటు అలోచిస్తున్నామన్నారు. గత సంవత్సరం నుంచి పుస్తక వైపు ప్రజలను మళ్లించటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలను అందిచటం అభినందించదగ్గ విషయమన్నారు. రకరకాల గ్రంథాలు చదవటం ద్వారానే మంచి వ్యక్తిత్వం, మేధస్సు వస్తాయన్నారు. ప్రతి సంవత్సరం మంచి గ్రంథాలు ముద్రితమవుతున్నాయన్నారు. అనువాత గ్రంథాలు వస్తున్నాయని ఇది శుభపరిణామమన్నారు. ఆంధ్రజ్యోతి పత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకానికి పర్యాయపదం విజయవాడ అని అన్నారు. భాషా, సాహిత్యాబివృద్ధికి ఉభయ తెలుగు రాష్ట్రాలు కృషి చేయాలన్నారు. భాషా, సాహిత్యాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాహిత్య వేత్త పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ భాషా, సంస్కృతికి విశేష కృషి చేసినవారు మాత్రమే చరిత్రలో నిలిచివుంటారన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను పుస్తక మహోత్సవాలకు తప్పక తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాసులు, ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు పెద్ది రామారావు, ఎమ్మెస్కో అధినేత విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



డిఇఒ రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న అధికారులు

## విద్యాశాఖను ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషి

### డిఇఒ ఎంవి.రాజ్యలక్ష్మి

**ప్రజాశక్తి- పామర్రు**

అందరి సహకారంతో విద్యాశాఖను ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నానని డిఇఒ ఎంవి.రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్‌కు విచ్చేసిన సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు 10/10 జిపిఎ సాధించేలా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. గతంలో రూపొందించిన జాబితాల ప్రకారం చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా కనీసం ఉత్తీర్ణత పొందే విధంగా కచ్చితమైన ప్రణాళికను, అంశాలను రూపొందించి క్షేత్ర స్థాయిలో అమలు పరుస్తున్నామన్నారు. వీరితో చదివించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా వారి వెనుకబాటు తనాన్ని పోగొడతామన్నారు. ముఖ్యమైన అంశాలను మరోసారి బోధించి వాటిలో ప్రశ్నలు ఇచ్చి సమాధానాలపై కోచింగ్ ఇస్తున్నామన్నారు. ఈవిధానం ద్వారా 80కి 28 మార్కులు వారికి లభిస్తాయన్నారు. డివైఇఒలు, ఎంఇఒలు ప్రతిరోజు ఏదో ఒకరోజు పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు జరిగే బోధనను పర్యవేక్షించాలన్నారు. విద్యాసంవత్సరం ముగిసేందుకు 66 రోజులు మాత్రమే సమయం ఉందని, ఈ లోగా పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికా బద్ధంగా విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. పామర్రు హైస్కూలు ప్రధానోపాధ్యాయుని ఎస్.పద్మజ, ఎంఇఒ పి.విజయలక్ష్మి, వైస్ ఎంపిపి లాజరస్, పంచాయతీ సభ్యురాలు, ఉపాధ్యాయులు డిఇఒను సత్కరించారు. కార్యక్రమంలో జవహర్‌బాబు, వివిఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవ దీక్ష

**ప్రజాశక్తి- నందివాడ**

గ్రామంలోని ప్రతిఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఇన్‌చార్జి ఎండిఒ యం.నాగిరెడ్డి, ఎంఇఒ సుభాష్‌చంద్రబోస్ అన్నారు. గురువారం నందివాడ మండలంలోని కుదరవల్లిలో జరిగిన ఆత్మగౌరవదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎండిఒ మాట్లాడారు. ప్రతీఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలనిన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి విజయకుమరి, గ్రామసర్పంచ్ రంగమ్మ, సెక్రరిటి టి.ఉదమకుమర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే జాతీయ పురస్కారాలు

### కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

**ప్రజాశక్తి- పామర్రు**

అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో కృష్ణాజిల్లాకు ఆరు జాతీయ పురస్కారాలు లభించడం అందరి సమిష్టి కృషి ఫలితమేనని, భవిష్యత్తులోనూ ఇదే కృషిని కొనసాగించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం పిలుపునిచ్చారు. మరుగుదొడ్ల వాడకం వల్ల కలిగే లాభాలు అనే అంశంపై స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్‌లో గురువారం వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించారు. పోటీలను కలెక్టర్ పరిశీలించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. అనంతరం అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలు, ప్రజాప్రతనిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, అన్ని విద్యాసంస్థల విద్యార్థులతో మహా ర్యాలీని ఆయన ప్రారంభించారు. మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి వెంట కిలో మీటరు పొడవున ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్

నిర్మాణ ఆవశ్యకత, వినియోగంపై నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మిషన్ అంత్యోదయ దేశంలో 83 గ్రామ పంచాయతీలకు ర్యాంకులు ప్రకటించగా వాటిలో మన రాష్ట్రానికి వచ్చిన పరిష్కారాల్లో కృష్ణాజిల్లాకు ఐదు స్థానాలు రావటం గర్వకారణమన్నారు. ఉపాధిహామీ, స్వయం ఉపాధి పథకాలతో పాటు వ్యవసాయరంగం, ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయటంలో కృష్ణాజిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం జిల్లా ప్రజలకు సామాజిక భద్రత, నీటి భద్రత, ఆరోగ్య బద్రత వంటి మొదలైన వాటిని కల్పిస్తుందని ప్రజలు వాటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ ఎంవి.రాజ్యలక్ష్మి, ఎండిఒ పి.విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుని ఎస్.పద్మజ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులకు కెవిపిఎస్ ఖండన

**ప్రజాశక్తి- కలిదిండి**

దళితులపై జరుగుతున్న దాడులను ఖండించాలని కెవిపిఎస్ తూర్పుకృష్ణా కార్యదర్శి సాల్మన్‌రాజు అన్నారు. గురువారం కలిదిండి స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో దళితులపై ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి సంఘ శక్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కృష్ణాజిల్లా కలిదిండి మండలంలో కోరుకొల్లు, గొల్లగూడెంలో దళితులపై దాడులు జరిగాయన్నారు. ప్రభుత్వాలు దళితులకు ఉన్న చట్టాలను అమలు చేయటం లేదన్నారు. తక్షణమే దళితులపై దాడులు చేసిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు. సిఐటియు డివిజన్ ఉపాధ్యక్షులు డిటి.మూర్తిచైతన్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి పి.విక్టర్‌పాల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామనాధం, మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాల్మన్‌రాజు

# పేదల అభ్యున్నతే ధ్యేయం

### మంత్రి కామినేని శ్రీనివాస్

**ప్రజాశక్తి- కలిదిండి**

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని వైద్య, ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కొండంగిలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో మాట్లాడారు. ఉప్పుటేరు కొండంగి లాకు వద్ద చేపలు, రొయ్యల చెరువులకోసం ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఎంపిపి బండి లక్ష్మి, జెడ్‌పిటిసి నున్నా రమాదేవి, ఎఎంసి ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, మాజీ ఎఎంసి ఛైర్మన్ తాడినాడ బాబు, ప్రత్యేక అధికారి అరుణ్‌కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి వల్లభనేని సత్యనారాయణ, టిడిపి, బిజెపి మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, గుర్రాల శ్రీరామమూర్తి, సర్పంచ్ కోకా మణి, తహశీల్దార్ వెన్నెల శ్రీను, ఎంపిడిఒ ఆంజనేయులు, ఎంఇఒ నరేష్‌కుమార్, నాయకులు చిట్టూరి రవీంద్ర, సత్యనారాయణ, అండ్రాజు శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్, విద్యుత్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

### మహిళా సాధికారత వైపు అడుగులు..

**పామర్రు:** మహిళా సాధికారత దిశగా కురుమద్దాలి గ్రామం అడుగులు వేస్తోందని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. సర్పంచ్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షురాలు కొసరాజు స్వప్న అధ్యక్షతన గురువారం కురుమద్దాలిలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. దాతల సహకారంతో సర్పంచ్ కొసరాజు స్వప్న, రాంబాబుల నాయకత్వంలో కురుమద్దాలి స్వచ్ఛ గ్రామంగా రూపొందడం అభినందనీయమన్నారు. మొట్టమొదటిగా గ్రామంలో ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన జలాలను తాగునీటిగా అందించిన ఘనత నియోజకవర్గ పరిధిలో కురుమద్దాలికి దక్కుతుందన్నారు. వృత్తి విద్యల్లో మహిళలకు నైపుణ్యాలు నేర్పడం అభినందనీయమన్నారు. మొత్తం ఎంపి లార్డునిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు, 14వ ఆర్థిక సంఘ నిధులు మొత్తం రూ.1.15 కోట్లతో




కురుమద్దాలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గ్రామాన్ని అభివృద్ధి పథంవైపు నడిపారన్నారు. బిసి కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణం, అంతర్గత సిసి రహదారులు, 2 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం మొదలైన అభివృద్ధి పనులను పూర్తి చేశారన్నారు. మరింత అభివృద్ధి సాధించడానికి కార్యాచరణను రూపొందించారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన పాలక మండలి సభ్యులు పామర్తి విజయశేఖర్, తహశీల్దార్ ఎం.పద్మకుమారి, ఎండిఒ ఎన్.జానకీదేవి, ఎక్సైజ్ ఎస్సై బి.వెంకటలక్ష్మి, గ్రామ కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖుడు కొసరాజు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### మూడవ లైనుకు కరెంటు తీగ ఇవ్వాలని..

**పమిడిముక్కల:** నమితాలగుంటలోని మూడవలైనుకు కరెంటు తీగ అలీనాకిపాలెం జన్మభూమి సభలో అధికారులను అడిగారు. పింఛన్లు ఇవ్వాలని కోరారు. గురువారం పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం, చోరగుడి, అగినపర్రు, అలీనాకిపాలెంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. కృష్ణాపురంలో జెడ్‌పిటిసి మోటూరు వెంకట సుబ్బయ్య మాట్లాడారు. చోరగుడిలో ఇళ్ళ స్థలాలకు మొరకతోలి ఇళ్ళు కట్టించాలని పలువురు కోరారు. అగినపర్రులో సర్పంచ్ ఐలా శారమ్మ, కృష్ణాపురంలో వ్యవసాయ అధికారి లక్ష్మణరావులు మాట్లాడారు. సబ్సిడీపై రెండు ట్రాక్టర్లను ఇచ్చామని ఆయన తెలిపారు. కృష్ణాపురం జన్మభూమి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పెంటోజిరావు, ఎంపిపి మిరసనమెట్ల దుర్గమ్మ, సర్పంచ్ మంటాడ వీరరాఘవులు, కార్యదర్శి సత్యనారాయణ, అర్‌అండ్‌బి ఎఇ, చోరగుడిలో సర్పంచ్ మర్రి శ్రీలక్ష్మి, కార్యదర్శి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ రాజకుమారి, అలీనాకిపాలెంలో సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఒ విద్యాధరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళితే వారికి మంచి చేయాలని ప్రభుత్వం చూస్తుందని ఆమె తెలిపారు.

**పెదపారుపూడి:** సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా నాయకులు, కార్యకర్తలు, అధికారుల సహకారంతో కృషి చేయాలని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. జన్మభూమి-మావూరు జరిగిన కార్యక్రమంలో భాగంగా దోసపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఎడ్ల బండిమీద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు వెళ్ళారు. గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎంపిపి కాజా విజయలక్ష్మి, జెడ్‌పిటిసి మూల్పూరి హరీష, సర్పంచ్ మాయా సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షులు సూరపనేని రమణబాబు, నీటిసంఘ అధ్యక్షులు స్వామి, చలసాని రమేష్‌చౌదరి, మాజీ ప్రచార కార్యదర్శి దూళ్ళ జెమినీబాబు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రోహిత్‌కుమార్, ఆర్.రాఘవులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**నందివాడ:** మండల పరిధిలోని కుదరవల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ అధ్యాక్షులు పిన్నమనేని పూర్ణవీరయ్యచౌదరి (బాబ్జి) అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన పిన్నమనేని మాట్లాడారు. అనంతరం టిడిపి మండల ఉపాధ్యక్షుడు మసిముక్కు వేణు మాట్లాడారు. అనంతరం గ్రామ సభలో కొత్తగా నిర్మించుకున్న గృహాలకు బిల్లులు మంజురు కావటం లేదని, వేలిముద్రలు పడక వృద్ధాప్య పింఛన్లు అందక నానాఅవస్థలు పడుతున్నామని ఆధికారులకు తెలియజేస్తే కల్లుబుల్లి మాటలు చేప్పుతున్నారే తప్ప పింఛన్లు అందే ఏర్పాట్లు చేయడం లేదన్నారు. శంకరపాడులో ప్రాథమిక పాఠశాల లేక పిల్లలు దూరం వెళ్లి చదువుకోవాల్సి వస్తోందన్నారు. గ్రామస్తులు సభకు వచ్చిన ఆధికారులను నిలదీశారు. పోలుకొండలో మండల స్పెషల్ ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ, తహశీల్దార్ బి.శ్రీనివాసనాయక్ వహించారు. పోలుకొండ ఎంపిటిసి ఉప్పల వేంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బోయిన నాగశ్రీనివాస్, కార్యదర్శి టి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల అసంపూర్తిపై సిపిఎం నాయకుల నిలదీత


మరుగుదొడ్లు గురించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు


అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు


రెడ్డిగూడెం మండలంలో మాట్లాడుతున్న మంత్రి ఉమా

**తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 7, 8వ వార్డులకు స్థానిక శ్రీనిధి స్కూల్‌లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలలో సిపిఎం నాయకులు తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్లు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నిస్తే వాస్తవాలను అధికార పార్టీ నాయకులు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. పైగా నిర్మాణం పూర్తైంది, ప్రారంభం కూడా చేశామని ఎఈతో పాటు కౌన్సిలర్లు నిమ్మనపూడి విజయకుమార్, నాళ్లా లక్ష్మీ, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, మాజీ ఎఎంసి చైర్మన్ తాళ్లూరి రామారావులు పేర్కొంటూ దీనిపై గొడవ చేయవద్దని చెప్పారు. తాము గొడవ చేయడానికి రాలేదని సమస్యను మీ దృష్టికి తీసుకొచ్చామని సిపిఎం నాయకులు తెలిపారు. దీంతో సిపిఎం నాయకులు ఎస్వీ.భద్రం, పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, బి.వెం కటేశ్వరరావు అసంపూర్తిగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల ఫొటోలు తీసుకొచ్చి అధికార పార్టీ నాయకులకు చూపించడంతో వారు ఖంగుతిన్నారు. నిత్యం ప్రజలతో రద్దీగా వుండే ప్రభుత్వ కార్యాలయాలలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, సామూహిక మరుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగానే ఉంది ముందు దానిని పూర్తిచేయండని సిపిఎం నాయకులు వారికి విజ్ఞప్తి చేయగా అధికార పార్టీ నాయకులకు కోపమొచ్చింది. 7,8వ వార్డులలో అసంపూర్తిగా ఉన్న సిసిరోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని నాయకులు వినతిపత్రం అందజేశారు. జన్మభూమిలో పాల్గొ న్న ప్రజలు, పార్టీల నాయకులు సమస్యలను గురించి చెబుతుంటే గొడవ చేస్తున్నామని అధికార పార్టీ నాయకులు అనడం బాధాకరమని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్వీ.భద్రం అన్నారు. సమస్యలన్నీ పరి ష్కారం చేశామని చెబుతున్న నాయకులు క్షేత్రస్థాయి పర్యటనకు తమతో వస్తే వాటిని చూపిస్తామన్నారు.

జన్మభూమి, మాఊరు గ్రామసభలు గురువారం తిరువూరు మండలంలో మునుకుళ్ల, అక్క పాలెంలో జరిగాయి. అక్కపాలెంలో జరిగిన సభకు టిడిపికి చెందిన ఎంపిటిసి కంచిపోగు సువార్త గైర్హాజర య్యారు. గ్రామాలలో జరిగిన సభలలో ఎంపిడిఓ వెంకటరమణ, తహశీల్దార్ విజయకుమార్, సర్పంచ్‌లు దోమ తోటి వెంకటరమణ, నర్సింగ్ నాగలక్ష్మీ, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు వెదురు వెంకటనర్శిరెడ్డి, వైస్ ఎంపిపి శీలం సీత తదితరులు పాల్గొన్నారు.

**రెడ్డిగూడెం:** మండలంలోని రంగాపురంలో ఎపి గురుకుల పాఠశాలలో జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌ను ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మొదటి ప్రాధాన్యతగా మరుగుదొడ్లు లేని వారికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు. సాగర్ జలాలను అందించి వచ్చే డిశంబరు నాటికి నాగార్జున సాగర్ కాలవకు గోదావరి జలాలు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, అద్దెపల్లి జమలమ్మ, తెలుగుదేశం ఉపాధ్యక్షులు కె.విజయ్ బాబు, ప్రత్యేకాధికారి ఆంజనేయ రెడ్డి, జెడ్పిటిసి పాలంకి విజయలక్ష్మి, ఎంపిపి తోటకూర నారాయణరావు, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, రంగాపురం గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు పైడిమళ్ల కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు పర్సా కిరణ్, సురేష్, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, చాట్ల దేవారావు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో సంక్రాంతి క్రీడా పోటీల ప్రారంభం


క్రీడలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ రవి

**నూజివీడు:** పట్టణంలోని శ్రీ సిద్దార్థ కళాశాలలో సంక్రాంతి క్రీడల పోటీలను కళాశాల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు గురువారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో టెన్నికాయిట్, షటిల్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తారని, 6వ తేదీన ముగ్గుల పోటీలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ యండి.ఇద్రీస్ తెలిపారు. తొలిరోజు జరిగిన పోటీల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం ప్రారంభం

**తిరువూరు :** సాంకేతికరంగంలో వచ్చిన అధునాతనమైన టెక్నాలజీని ఉపయోగించుకొని నూత నంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా హైదరాబాద్‌లో హైకోర్టు న్యాయమూర్తి వి.రామసుబ్రహ్మణియన్ గురువారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభించారు. జిల్లా కోర్టు 12వ అదనపు అడిషనల్ జడ్జి పి.వేణుగోపాల్ పర్యవేక్షణలో నూజివీడుకు చెందిన జిల్లా కోర్టు 15వ అదనపు జడ్జి వెంకటేశ్వరప్రసాద్, అవనిగడ్డ జడ్జి అమరేశ్వరరావు, తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి పి.రాజు, న్యాయవాదులు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకిం చారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న తిరువూరుకు హైదరాబాద్ నుండి రావాలంటే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నందున నూతన టెక్నాలజీతో దీనిని ప్రారంభించామన్నారు. దక్షిణ భారతదేశంలో సాంకేతిక నైపుణ్యంతో ప్రారంభించిన కోర్టు మొట్టమొదటిది తిరువూరు కోర్టు భవనమేనన్నారు. ఇది మిగిలిన కోర్టులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చే శారు. ఈకార్య క్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవరపు శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు సంకు రాత్రి జనార్ధనరావు, అత్తునూరు ప్రభాకరరెడ్డి, రేగళ్ల మోహన్‌రెడ్డి, చింతల వెంకటరెడ్డి, మోదుగుమూడి శ్రీనివాసరావు, పల్లెపాటి శ్రీనివాసరావు, కంచర్ల ముత్య ప్రసాద్, నాళ్లా వెంకటసత్యనారాయణ, నాగు బండి రామ కృష్ణ, దారా మాధవరావు, వాకదాని లక్ష్మీ నారాయణ, ఉప్పులూరి నాగప్రసాద్, జి.కృష్ణారెడ్డి, అత్తలూరి శ్రీని వాసరావు, నాగుబండి రమేష్ తదితర న్యాయవాదులతో పాటు ఎస్ఐలు లోవరాజు, మోహన్‌రావు పాల్గొన్నారు.


డిజిటల్ స్క్రీన్ ద్వారా కోర్టు భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యాన్ని స్క్రీన్‌పై చూస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

# ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు

**మైలవరం :** 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎపి గిరిజన సంక్షేమ గురు కుల బాలికల పాఠశాల విద్యార్థినీలు ఆత్మగౌరవ దీక్షలో భాగంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలన, మరుగుదొడ్ల వాడకంవల్ల కలిగే లాభాలు అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనం తరం పాఠశాలలో విద్యార్థినీలకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు.

**తిరువూరు :** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 300 మంది విద్యార్థులు పట్టణంలో స్వచ్ఛభారత్ ర్యాలీని గురువారం నిర్వహించారు. స్వచ్ఛతను పాటించండి, పరిశుభ్రతగా ఉండండి, వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించండి, రోగాల కు దూరంగా ఉండండంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ముందుగా ఈ ర్యాలీని కళాశాల వద్ద ప్రిన్సిపాల్ సొంగా సరళకుమారి ప్రారంభించారు.

**ముసునూరు :** మండలంలోని కాట్రేనీపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది.. అంటూ స్థానిక యూపి స్కూల్ విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మల్లిపెద్ధి విజయ మదుసూధనరావులు, జడ్పటిసి చిలుకూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సోంగా వెంకటేశ్వరరావు, డివిజనల్ ప్రత్యేక అధికారి శారద, ముసు నూరు మండల ప్రత్యేక అధికారి పి.డి.వెంకటేష్, తహశీ ల్దార్ కె.బి.సీతారామ్, ఎంపిడిఓ కె.పార్ధసారధి, ఈఓపి ఆర్‌డి పి.శంకరరావు పాల్గొని మాట్లాడుతూ మరుగుదొడ్ల వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు.


ముసునూరు మండలం కాట్రేనీపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

## సబ్ డివిజన్ పోటీల్లో నూజివీడు విద్యార్థుల ప్రతిభ

**నూజివీడు :** ఇటీవల మైలవరంలో జరిగిన కృష్ణాజిల్లా 81వ సబ్ డివిజన్ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీల్లో నూజివీడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు అద్భుతమైన ప్రతిభను కనబర్చినట్లు దిగవల్లి జడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.భవాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల సీనియర్ విభాగంలో సాఫ్ట్ బాల్ నందు ప్రథమస్థానం, జూనియర్ విభాగంలో త్రోబాల్ పోటీల్లో ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు. మంచి ప్రతిభకనర్చి మండలం పేరుప్రతిష్టలను పెంచినందుకు విద్యార్థులకు పిఇటి టివి. నాగేశ్వరరావుకు, అభినందలను తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ ఎం.గిరి బాబు, విద్యా కమిటీచైర్మన్ కె.రమేష్, వైస్ చైర్మన్ పి.సూర్య నారాయణ, ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

## న్యూటన్‌కు నివాళులు


న్యూటన్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

**తిరువూరు :** ఆధునిక సైన్స్ పితామహుడు సర్ ఐజాక్ న్యూటన్ జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని గానుగపాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యులు, విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం న్యూటన్ చిత్రపటానికి పూలమా ల్లేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.శేషంరాజు మాట్లాడుతూ ప్రశ్నించే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నా రు. భూమికిగల గురుత్వా కర్షణ శక్తికి న్యూటన్ ప్రశ్నద్వారానే కనుగొన్నారన్నారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్ విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, ఎస్.కె.బాజీ, కె.విజయభాస్కరరావు పాల్గొన్నారు.

## వికలాంగులకు అన్నదానం

**తిరువూరు :** లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు ఎల్విన్ జోన్స్, లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు నరేష్ అగర్వాల్ జన్మదినం సందర్భంగా స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు శుక్రవారం ఉచిత భోజన సౌక ర్యాన్ని కల్పించారు. స్థానిక అమ్మ ఆశ్రమంలో ఉంటున్న వికలాం గులకు సంకా రాంబాబు వితరణగా అన్నదానం నిర్వహిం చారు. జనవరి 2 నుండి 13వ తేదీవరకు ఏర్పాటుచేసిన వితరణ కార్యక్రమం లయన్స్‌క్లబ్ జిల్లా 316 డి అధ్యక్షులు నాళ్లా సాయిప్రసాద్ ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహిస్తునట్లు క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రాధాకృష్ణ, కార్యదర్శి జవ్వాజి వెంకటసత్యనారాయణలు తెలిపారు. లయన్స్ నేతలు సంకురాత్రి జనార్ధనరావు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, సంకా రాంబాబు, రాజారామ్, నా ళ్లా రాజారావు పాల్గొన్నారు.

## మహాపాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

**నూజివీడు:** ఈనెల 7,8,9 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలవరం కోసం జరిగే మహాపాదయాత్ర గోడపత్రికను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా పిసిసి కార్యదర్శి బిడి. రవికుమార్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా దవళేశ్వరం నుంచి పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వరకు పాదయాత్ర జరుగుతుందని, 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహం నిర్వహిస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ మహపాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డిసిసి ఉపాధ్యకులు వైయస్‌ఆర్ చౌదరి, ప్రధాన కార్యదర్శి పరిమి సాగర్‌కుమార్, చాట్రాయి నూజివీడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ రామచంద్రరావు, పి శ్రీకాంత్, నాయకులు జె రామచంద్రరావు, పాలడుగు నాగభరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గోళ్ళ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



.కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

## మెరుగైన సేవలందేలా కృషిచేయాలి

**ప్రజాశక్తి - కలెక్టరేట్**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో 57 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబసభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించడం జరిగిందన్నారు. ఈ విధంగా జిల్లాలో 57 మందికి ఒకేరోజు నియామక పత్రాలు అందించడం జరిగింది. వీరిలో 45 మంది జూనియర్ అసిస్టెంట్లు, 9 మంది ఆఫీస్ సబార్డినేటర్లు, ఇద్దరు తోటి పోస్టులు, ఒకరు షరాబ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.విజయ, డిఆర్ఓ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఒ జె.ఉదయభాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

ఇన్‌స్పైర్ ఎడ్యుకేషనల్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను మాజీ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అనేక మానసిక సమస్యలు తొలుగుతాయని ఈసెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ సమాజ సేవలో ఇదొక భాగమన్నారు. సభాధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ శారీరక రుగ్మతల కన్నా మానసిక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఒ సీతాపతిరావు, సికినం కాళిదాసు, పంతం గజేంద్ర, వేమూరి పూర్ణచంద్రరాఉవ, గడ్డం రాజు, కైలాసపతి పాల్గొన్నారు.

## మంత్రి ప్రత్తిపాటి వ్యాఖ్యలకు ఖండన

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

బంగారపు వ్యాపారంలో తరుగు వస్తువులు చట్టవిరుద్ధమని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యలను స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజు ఖండించారు. భూగర్భం నుంచి ఉత్పత్తి అయ్యే ముడి బంగారం బిస్కెట్లుగా రూపాంతరం చెంది ప్రభుత్వ అనుమతితో వ్యాపారస్తులు దిగుమతి చేసుకొని వినియోగదారులకు కావాల్సిన వివిధ డిజైన్లలో తయారీకి స్వర్ణకారులకు బిస్కెట్లను బంగారపు కడ్డీల రూపంలో మార్చి ఆభరణాల తయారీకి అందజేస్తారని తెలిపారు. స్వర్ణకారుడు బంగారపు కడ్డీలను స్వర్ణ ఆభరణాలకు కావాల్సిన రీతిలో సూక్ష్మమైన అతి సన్నదిగా మార్చే క్రమంలో బంగారం తరుగుదల వస్తుందని గుర్తుచేశారు. వినియోగదారుడే తరుగును లేక ఖరీదును భరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవగాహన లేని సమాచారం ఇవ్వడం వలన అపోహలకు గురౌతారని, రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమగ్ర సమాచారాన్ని ప్రజలకు తెలపాలని సూచించారు.

## గ్రిగ్ పోటీల్లో లిటిల్‌ఫ్లవర్ విద్యార్థినికి ప్రథమం

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

81వ గ్రిగ్ మెమోరియల్ కృష్ణాజిల్లా బాలికల సెంట్రల్ జోన్ నిర్వహించిన ఆటల పోటీల్లో లిటిల్‌ఫ్లవర్ విద్యార్థినీ ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ తెలిపారు. ఈ చెస్ పోటీల్లో జాహ్నవి ప్రథమస్థానాన్ని సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# కుటుంబ వికాసానికి ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి

**ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్**

కుటుంబ వికాసమే సమాజ వికాసమని, ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరు మండలంలోని పెదకరగ్రహారం గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ప్రముఖ స్థానంలో ఉంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారన్నారు. జనవరి నుండి తెల్ల రేషన్‌కార్డుదారులకు పంచదార పంపిణీకి చర్యలు చేపడుతున్నామన్నారు. చంద్రన్న మాల్స్‌లో మార్కెట్ ధర కంటే 20 శాతం తక్కువ ధరకే పచారీ సరుకులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేలు మంజూరుచేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు రూ.1.50 లక్షలు మంజూరుచేస్తున్నామని,



..సీమంతాల కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్రంలోని 80 లక్షల డ్వాక్రా గ్రూపు సభ్యులకు రూ.10 వేల కోట్లు సబ్సిడీ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరుచేస్తున్నామని వివరించారు. రైతులను ఆదుకునేందుకు రూ.24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని, కరగ్రహారంలో ఇప్పటివరకు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఉపాధిహామీ పథకం ద్వారా జిల్లాలోనే ఎక్కువ పనిదినాలు కల్పించిన నియోజకవర్గంగా మచిలీపట్నం మొదటిస్థానంలో ఉందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా మంగినపూడి బీచ్‌ను రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మచిలీపట్నం, దివిసీమకు అనుసంధానం చేసేందుకు భవానీపురం వద్ద రూ.77 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తుపాన్ తీరప్రాంత గ్రామాల అభివృద్ధి కొరకు ఎన్‌సిఆర్‌పి నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రసన్న కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు శ్రీధర్, గ్రామ సర్పంచ్ శొంఠి కళ్యాణి, జడ్‌పిటిసి లంకె నారాయణప్రసాద్, ఎంపిడిఒ జి.వి.సూర్యనారాయణ, తహశీల్దార్ బి.నారదముని, ఎంపిటిసి బోలెం అయోధ్యరామయ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, కుంచె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికీ ఓటుహక్కు తప్పనిసరి



.బైక్‌ర్యాలీలో జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జెసి కె.విజయ

**ప్రజాశక్తి - మచిలీపట్నం**

ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. ఓటర్ల అవగాహనకై స్థానిక లక్ష్మీటాకీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వరంలో నిర్వహించిన బైక్‌ర్యాలీని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ రోజు ఓటర్లలో చైతన్యం తేవడానికి బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు ఎంతో విలువైందని, అమూల్యమైనదన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికలు జరిగినప్పుడు తప్పనిసరిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించనున్న దృష్ట్యా జిల్లాస్థాయిలో విద్యార్థులకు ఈ నెల 18న ఎన్నికల సంస్కరణలు, ఓటరు నమోదు, సరళీకరణ, తదితర అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీన మానవ హారాలు, 6వ తేదీన మహిళలకు అవగాహన కార్యక్రమాలు, 8న రంగోళి, సైకత కళ, 9న సంతకాల ఉద్యమం, 10న మండల నియోజకవర్గ స్థాయిలో బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు దినోత్సవం నాడు కొత్తగా ఓటు హక్కు పొందిన వారిని సీనియర్ ఓటర్లను సన్మానించనున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ కె.విజయ, డిఆర్ఓ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఒ జె.ఉదయ భాస్కర్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



పరిసరాలు శుభ్రంచేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## పరిసరాల పరిశుభ్రతపై శిబిరం

**ప్రజాశక్తి - మొవ్వ**

మొవ్వ విఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించనున్న పరిసరాల పరిశుభ్రత శిబిరాన్ని గురువారం మొవ్వ అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించారు. అపరిశుభ్రత వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరిస్తూ రోడ్లవెంట చెత్తకుప్పలు, ముళ్ళకంపలు తొలగించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జె.కుమారి, ఎంపిటిసి కె.రామలక్ష్మి, మాజీ సర్పంచ్ మండవ బాలాత్రిపురసుందరీ, లైఫ్ గీవర్స్ అధినేత వేమూరి పరిశుద్ధరాజు, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ వి.సిహెచ్.అప్పారావు, రెడ్‌క్రాస్ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామపార్టీ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిడుమోలులో వైద్యశిబిరం

**ప్రజాశక్తి - మొవ్వ**

సన్‌ఫ్లవర్ విద్యా సంస్థల సహకారంతో మచిలీపట్నం ఆంధ్రాహాస్పటల్ వారి సౌజన్యంతో నిడుమోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ అచ్యుతబాబు బిపి, షుగర్, కిడ్నీ, గుండె వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు గ్రామంలోని వీధులను శుభ్రంచేసి స్వచ్ఛభారత్ పాటించాలన్నారు. ఉపకారవేతనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నంరత్నాబాయి, ఎంపిటిసి బొంతుపులి రాము, కన్వీనర్ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి - కలెక్టరేట్**

ప్రతి ఉద్యోగి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సూచించారు. జిల్లా రెవెన్యూ సర్వీస్ ఉద్యోగుల సంఘం ముద్రించిన 2018 డైరీని గురువారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉందంటే దానికి రెవెన్యూ ఉద్యోగులు కూడా ఒక కారణమని, ఇదే సహకారాన్ని మున్ముందు కూడా అందించి జిల్లాను దేశంలోనే అగ్రభాగాన నిలిపేలా కృషిచేయాలని ఆకాంక్షించారు. కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి మారాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన అందరికీ అందేలా కృషిచేయాలని పథకాల అమలులో రెవెన్యూ ఉద్యోగులు అందిస్తున్న సహకారం



2018 డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

మరువలేనిదని, ఈ కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.విజయ, డిఆర్ఓ బి.ఆర్.అంబేద్కర్, ఆర్‌డిఒ జె.ఉదయభాస్కర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వి.చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కె.విక్టర్‌పాల్, కె.నెల్సన్‌పాల్‌బాబు, ఆర్.సాంబశివరావు, కలెక్టరేట్ ఎఒ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - పెడన**

చంద్రన్న బీమా పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. జన్మభూమి–మాఊరు కార్యక్రమాన్ని స్థానిక 6,7,8 వార్డుల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 7వ వార్డు జన్మభూమిలో మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరూ చంద్రన్న బీమాను నమోదు చేసుకోవాలన్నారు. ఆరో వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను తీర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జన్మభూమి గ్రామసభలో వార్డు ప్రజలు, కౌన్సిలర్ అమినాబి తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా నీటి సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. వార్డుల్లో తెల్లరేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులకు వేలిముద్ర



.మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు

పడటం లేదని రేషన్ ఇవ్వడం లేదని, రేషన్ డీలర్లు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు రెవెన్యూ అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ బండారు ఆనందప్రసాద్ మాట్లాడుతూ నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లను ఏర్పాటుచేసి నీటిని అందిస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను), టిడిపి పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, మాజీ వైస్‌చైర్మన్ అబ్దుల్ రెహమాన్‌బేగ్ (పూలబాబు), కార్యదర్శి వాహెబ్‌ఖాన్, హమీదుల్లా, మున్సిపల్ కమిషనర్ టి.నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, గరికిముక్కు చంద్రబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కొంకేపూడి, నడుపూరు, బల్లిపర్రు గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని తహశీల్దార్ ఎం.వి.సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ హరినాథబాబు, సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

నందిగామ 11

శుక్రవారం 5 జనవరి 2018



# సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రసంగిస్తున్న సబ్ కలెక్టరు హరిష్

**నందిగామ** :ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విజయవాడ సబ్ కలెక్టరు హరీష్ అన్నారు. నందిగామ పట్టణంలోని 9వ వార్డులో గురువారం జన్మభూమి– మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ సబ్ కలెక్టరు హరిష్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ప్రసంగించారు. జన్మభూమి ద్వారా పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందజేయనున్నామన్నారు.. అడివిరావులపాడు, లింగాలపాడు గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమాల్లో సబ్ కలెక్టరు, ఎంఎల్ఎ పాల్గొని బాదితులకు సంక్రాంతి కానుకలు అంద జేశారు. సబ్సిడీ రుణాల చెక్కులు అందజేశారు. పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. నందిగా మ ఎఎంసి చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరా వు(బుజ్జి), పట్టణ టిడిపి అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, మున్సిపల్ ఛైర్మన్ యరగొర్ల పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, గ్రంథాలయ డైరెక్టరు రాటకొండ కోటేశ్వ రరావు, కౌన్సిలర్స్, మెప్మా అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, అడివిరావులపాడు సర్పంచ్ తోట కొండలు, లింగాలపాడు సర్పంచ్ యరబడి రజని, ఉప సర్పంచ్ ఉప్పు వెంకటేశ్వర్లు, డిఎస్‌డిఎ శ్రీనివాస్, తహశీల్దారు రామకృష్ణ, ఎంపిపి భద్రకాళి,డిసి చైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు, సిఐ రమణ, ఎసఐ సురేష్, ఎంపిడిఓ సుమమాలిని, సిడిపిఓ లక్ష్మీ భార్గవి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. **వీరులపాడు:** మండ లంలోని చౌటపల్లి, చట్టన్నవరం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం చౌటపల్లి గ్రామంలో గురజాల నారాయణరావు కళావేదిక ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రాజు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న వసతులపై ఆయన సమీ క్షించారు. ఈ కార్యక్రమంలో



:లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎంపిపి, జెడ్పీటీసీ

ఎంపిపి పాటిబండ్ల జయపాల్, ఎండిఓ రామకృష్ణ, తహశీల్దార్ రాజకుమారి, వివిధ శాఖాది. కారులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. చట్టన్నవరం గ్రామసభ సర్పంచ్ మాతంగి విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేటరూరల్**:ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంలో టిడిపి ముందుంటుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని జయంతిపురం, బూదవాడ గ్రామాల్లో గురువారం 5వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్రమం మండల జన్మభూమి ప్రత్యేకాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసర్పంచులు వాడకుప్పల మల్లిఖార్జునరావు, పొట్టపొంగు బాబూరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట గురుకుల పాఠశాల విద్యార్థులు కోలాటాలు, స్థానిక పాఠశాల విద్యార్థులు నృత్యాలు, గ్రామానికి చెందిన సుగాలి మహిళలు చేసిన నృత్యాలు, గంగిరెడ్ల ఆటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నరసింహారావు, ఎండిఓ ఎస్‌వి ప్రసాద్, సూపరెంటెండెంట్ రాజు, గడ్డం హుస్సేన్, ఎంపిపి పార్వతి, ఎఇ శ్రీనివాస్, ఎఓ ఖాసిం, ఇఓపిఆర్‌డి ప్రభాకరరావు, ఎపిఓ జనార్ధన్, ఎపిఎం మహేష్, ఎంఇఓ రవీందర్‌నాయక్, ఎంపిటీసీలు సుశీల, గడ్డం సైదమ్మ, ఉద్యానవన శాఖాధికారి లక్ష్మీప్రసన్న, స్వామినాయక్, విఆర్ఓ హరిబాబు, సంక్షేమ శాఖాధికారి రాబాబు, డాక్టర్ రాజేష్, హెల్త్ సూపర్ వైజర్ వెంకట్రావ్, హౌసింగ్ ఎఇ భవానీప్రసాద్, కార్యదర్శులు శ్రావన్‌కుమార్, రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు. **వత్సవాయి**:రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని ఆళ్ళూరుపాడు, వేమవరం గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. . గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, శ్రీనివా సరావు, స్పెషల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరావు, ఎండిఓ జయచంద్రగాంధీ, ఎంఆర్ఓ బోజరాజు, ఎంపిపి జొన్నలగడ్డ సుచరిత, జెడ్పీటీసీ కమల, ఎపిఎం సోమేశ్వరి, ఎపిఓ ప్రకాష్, హౌసింగ్ ఎఇ అప్పారావు, పిఆర్‌ఎఇ రమేష్, ఇఓఆర్‌డి వెంకటేశ్వరరావు, ఎంఇఓ నాగరాజు, వెటర్నరీ డాక్టర్ రాజు, ఎఓ పిఎం కిరణ్, అడిషనల్ సిడిపిఓ ఉదయశ్రీ, వైద్యాధికారి నరసింహ నాయక్, సొసైటీ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, విఆర్ఓ శ్రీనివాసరావు, కార్యదర్శి బానునాయక్‌పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు:రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పూర్తిపారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుదేనని ఎంపిపి వెల్ది జ్యోతి, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు అన్నారు. మండల పరిధిలోని నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గింజుపల్లి శ్రీనివాసరావు



అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్

అధ్యక్షతన గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. మండల సిపిఎం కార్యదర్శి సిహెచ్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామంలోని సుబాబుల్ రైతులకు రావలసిన బకాయిలను వెంటనే అందించాలని స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ అవినాష్, ఎఓ లక్ష్మిరెడ్డి, ఎంఇఓ నాగిరెడ్డి, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వరరావు, వెలుగు ఎపిఎం భాస్కరరావు, విద్యుత్ శాఖ ఎఇ యలమంద, వైద్యాధికారి అనిల్‌కుమార్, రావు, నంబూరి వాసు, పలువురు అధికారులు పాల్గొన్నారు. **కంచికచర్ల**:అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో అధికారులు సమాచారం ఇవ్వకుండా దాటవేత దోరణిలో వ్యవహరిస్తున్నారని కీసర గ్రామసర్పంచ్ పరిటాల దివ్య ఆందోళన వ్యక్తం చేశారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం మండలంలోని కీసర గ్రామంలో గ్రామ సర్పంచి పరిటాల దివ్య అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమ పరిశీలకులు బి రామారావు, మండల ప్రత్యేకాధికారి డి సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచి పరిటాల దివ్య ఆయా శాఖాధికారుల పనితీరుపై ఏకరువు పెట్టారు. మహిళా సర్పంచ్ అనే గౌరవం లేకుండా ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ అధికారులు తమకు సమాచారం అందించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల ప్రశాంతి, జెడ్పీటీసీ కోగంటి బాబు, ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, ఎంపిడిఓ వై పిచ్చిరెడ్డి, తహశీల్దార్ టి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ పరిటాల దివ్య

## ఆసక్తికరంగా క్రికెట్ పోటీలు

**వీరులపాడు**:వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు మొదటిరోజు ఆరు జట్లు పోటీ పడగా మొదటి రౌండ్‌లో అల్లూరు వర్సెస్ అమ్రితసాయి ఇంజనీరింగ్ విద్యార్థులు పోటీ పడగా అమ్రితసాయి ఇంజనీరింగ్ కాలేజి జట్టు విజేతలుగా ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. 2వ రౌండ్‌లో వెల్లంకి విద్యార్థులు జుజ్జూరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పోటీ పడగా జుజ్జూరు గ్రామానికి చెందిన సునీల్ టీమ్ విజయం సాధించారు. 3వ రౌండ్‌లో జుజ్జూరు వర్సెస్ జుజ్జూరు పోటీ పడగా జుజ్జూరు రాజేష్‌లు గెలుపొందారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పరిటాల రాజు, ఆర్గనైజేషన్ తమ్మిశెట్టి శివశంకర్, ఖాదర్, సతీష్, సాదిక్ , కార్తిక్ తదితరులు తెలిపారు. ఈ ఆటల పోటీలు 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.




వద్ద భద్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## 29వ భద్రతా వారోత్సవాలు

**జగ్గయ్యపేటరూరల్**:మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామ సమీపంలో గల రాంకో సిమెంట్స్ నందు గురువారం 29వ రోడ్డు భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లకల్లు గ్రామ సమీపంలోని వాహనదారులకు అవగాహన కల్పించి వాహనాలకు ప్రమాదాలు జరగకుండా స్టిక్కర్లు అతికిం చారు. జగ్గయ్యపేట పట్టణంలో సైతం భద్రతా వారోత్సవాలపై ద్విచక్ర , త్రిచక్ర వాహనాలకు భద్రతపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జయకుమార్, జగ్గయ్యపేట ఎస్‌ఐ, ఫ్యాక్టరీ యాజమాన్యం ఎన్ రవిశంకర్, ఎస్ రామరాజు, శ్రీధర్‌రెడ్డి, ఆళ్వార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడి పూజ

**పెనుగంచిప్రోలు:**అయ్యప్ప శరణుఘోషతో పెనుగంచిప్రోలు పట్టణం బుధవారం రాత్రి మరుమోగింది. వందలాది మంది అయ్యప్ప మాలాధారణతో, అయ్యప్ప నామస్మరణతో శ్రీ రుక్మిణి సతక్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో పూర్తిగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రీ అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు దీక్షా గురుస్వామి అయిన శ్రీ రాజా వాసిరెడ్డి బెనర్జి, గురుస్వామి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజా కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షా గురుస్వామి బెనర్జి ఆధ్వర్యంలో ఆలయం వెనుక బాగాన మొక్కలను సామినేని ఉదయభాను చేతుల మీదుగా నాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, మాజీ జెడ్పీటిసిలు కాకాని శ్రీనివాసరావు, గజ్జి కృష్ణమూర్తి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఉమ్మనేని నరసింహారావు, మామిడి వినాయకరావు, దివ్వెల భాస్కరరావు, పలువురు స్వాములు, గ్రామపెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు వేగళ్ళ రవికుమార్, యర్రంశెట్టి సునీల్, పలువురు స్వాములు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**పెనుగంచిప్రోలు**:స్థానిక చెరువు కట్ట సమీపంలో వేంచేసియున్న శ్రీ సాయిబాబ మందిరంలో గురువారం అన్నాభిషేకం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పచ్చిపులుసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉదయం సాయినాథునికి పంచామృతాభిషేకాలు, అన్నాభిషేకాలు వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మిరప తీతలు ప్రారంభం

**వత్సవాయి**: మండలంలో పోలంపల్లి, వత్సవాయి, మంగొల్లు తదితర గ్రామాల్లో మిరప కోతలు ప్రారంభమయ్యాయి. మంగొల్లు, పోలంపల్లి, వత్సవాయి గ్రామాల్లో మిరపకాయలు కోసం ఆరబెడుతున్నారు. పత్తి, మిర్చి కోతలు ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.



:అమ్మవారి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇఓ

## అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ

**పెనుగంచిప్రోలు:**స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఛైర్మన్ చాంబర్‌లో గురువారం ఆలయ సంయుక్త కమిషనర్ ఎం రఘునాధ్, ఛైర్మన్ కర్ల వెంకట నారాయణలు ఆవిష్కరించారు. ఈక్యాలెండర్‌ను గ్రామంలోని ప్రతి ఇంటికి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి ఉచితంగా అందచేయనున్నామన్నారు. ఆలయ ఎఇఓ మేడా గోపాల రావు, డిఇ రమా, ధర్మకర్తలు మాదాల వనజ, వెంకటేశ్వ రరావు, శివరాం, సూరిబాబు, స్వప్న పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**వీరులపాడు**: మండలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంచికచర్ల, వీరులపాడు మండల స్థాయి క్రికెట్ ఆటల పోటీలను నందిగామ రూరల్ సిఐ నరసింహమూర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ డివైఎఫ్ఐ వారు సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోజురోజుకు మారుతున్న పరిస్థితుల్లో యువతీ యువకులు ఏ పనులు లేకపోవడం వల్ల కళాశాల సెలవులపై ఇంటికొచ్చిన సందర్భంలో కొన్ని దురలవాట్లకు గురవుతున్నారని, పండుగ సెలవుల్లో గ్రామాల్లో ఉన్న యువకులను ఐఖ్యం చేసి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం వల్ల సమాజంలో ఉన్న అసమానతలను తరిమికొట్టవచ్చన్నారు. క్రీడాకారులతో మమేకమై క్రికెట్ ఆడడం వలన యువకులు మరింత ఉత్సాహంగా పాల్గొన్నారు, పెద్దఎత్తున యువకులు రావడం చూసి గ్రామాల్లో క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో డివైఎఫ్ఐ, ఐద్వా క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు ఎస్‌ఐ పరిమి కిషోర్, ఎంపిపి షెహనాజ్ బేడ౧ం, పసుపులేటి సాయిబాబు, డివైఎఫ్ఐ మాజీ నాయకులు లాల్‌అహ్మద్‌గౌస్, పుల్లారావు, పరిటాల నరసింహయ్య, చెరుకుమల్లి పానకాలరావు, పరిటాల రాజు, తమ్మిశెట్టి శివశంకర్, సతీష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సిఐ నరసింహమూర్తి రిబ్బన్ కటింగ్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. కంచికచర్ల, వీరులపాడు మండలం నుండి 25 జట్లు పోటీలో పాల్గొననున్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు నిర్వహించిన పోటీల్లో కంచికచర్ల మండలంలోని అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, వీరులపాడు మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థులు పోటీపడ్డారు.

# వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పనిసరి

**నందిగామ** : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ పల్లగిరి గ్రామంలో ప్రజలు ప్రదర్శన చేశారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా పల్లగిరికి గుర్తింపు రావటంతో గురువారం గ్రామ సర్పంచి వేల్పుల బిక్షాలు ఆధ్వర్యంలో ప్రజలు గ్రామ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బిక్షాలు మాట్లాడుతూ పల్లగిరి గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో సంపూర్ణంగా మరుగుదొడ్లు నిర్మించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పాటశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు సారథి విద్యార్థి ఎంపిక


లక్ష్మీకాంత్

**నూజివీడు:** ఈ నెల 3వ తేదీనుంచి ఆంధ్రా యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వ విద్యాలయాల క్రికెట్ పోటీలో జెఎన్‌టియుకె కాకినాడ క్రికెట్ జట్టుకు శ్రీసారథి ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎంబిఎ విద్యార్థి బెజవాడ లక్ష్మీకాంత్ ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూరనేని శ్రీధర్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. జట్టులో స్థానం సాధించిన లక్ష్మీకాంత్‌ను పిడి గద్దల బాబూరావులు, ప్రిన్సిపాల్‌తో పాటు ఏఓ రామచంద్రరావు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-మైలవరం

దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పేర్కొన్నారు. యుటిఎఫ్ మైలవరం మండల శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్‌పేపర్లను గురు వారం అందచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదం డ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించి నూరుశాతం ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాల న్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారుచేయాల్సిన అవసరముంద న్నారు. మారుతున్న ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పరీక్షలకు సిద్ధం చేయాలని బొడ్డు సూచించారు. ఈకార్యక్రమంలో దాతలు తల్లపోతుల వెంకటేశ్వరరావు, టి.సత్య నారాయణరెడ్డి (పద్మావతి బోర్‌వెల్), శీలం ప్రతాపరెడ్డి, యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎ.శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీని వాసరరావు, గౌరవాధ్యక్షులు కె.గంగరాజు, సహాయ అధ్యక్షురాలు జి.సూర్యకుమారి, సిహెచ్.దశరథ, పి.రవి బాబు, కె.శంకర్, ఎం.ఆర్.కె.మోహన్‌రావు, సీనియర్ జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు జి.పాల్‌బాబురావు, టి.వెంకటేశ్వ రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మోడల్ పేపర్లు పంపిణీ చేస్తున్న బొడ్డు నాగేశ్వరరావు

# చింతలపూడి ఎత్తిపోతలతో పశ్చిమకృష్ణాకు నీళ్లిస్తాం

## జన్మభూమి సభలో మంత్రి దేవినేని ఉమా


మాట్లాడుతున్న దేవినేని ఉమామహేశ్వరరావు

**గంపలగూడెం :** బ్రహ్మాండం బద్ధలయినప్పటికీ వచ్చే డిశంబర్ నాటికి చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా పశ్చిమ కృష్ణాకు నీళ్ల ఇచ్చి తీరుతామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయన మండలంలోని నెమలి గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసభకు గ్రామసర్పంచ్ కుంభగిరి ముత్తయ్య అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టిసీమ నీళ్ల సంవత్సరంలో కృష్ణా నదిలో కలుపుతామంటే ఎవరూ నమ్మలేదని, కానీ ఆర్నెలల్లోనే ఆనీటిని తీసుకొచ్చా మన్నారు. ఇవికూడా చింతలపూడి ఎత్తిపోతల పథకం కూడా డిశంబర్ నాటికి పూర్తిచేసి నీళ్ల ఇస్తామని పేర్కొన్నారు. వచ్చే నెలలో ఆయా నగరాల్లో, పంచాయతీల్లో ఆక్రమిత స్థలాల్లో ఉన్న లక్ష ఇళ్లకు రెగ్యులర్ చేసి పట్టాలు ఇస్తామన్నారు. దేశ ్వ్యాప్తంగా సమాచార విప్లవంలో ఆంధ్ర ప్రదేశ్ ముందుందని, ఈవిప్లవంతో వివిధ ప్రభుత్వ పథకాలలో జరిగే అవినీతిని అరికడతామన్నారు. రాష్ట్ర పరిశీలకులు, ఎపి గీతకార్మిక కార్పోరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్ మాట్లాడుతూ ఆదరణ పథకం-2 కింద రాష్ట్రవ్యాప్తంగా చేతివృత్తులు చేసుకునేవారికి వంద నుంచి 150 కోట్ల రూపాయలతో వృత్తిపరికరాలు అంద చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సభలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామి దాస్, ఎంపిపి కోటగిరి శ్రీనివాసరరావు, జడ్పీటీసి డి.వి.కృష్ణారావు, ఎఎంసి చైర్మన్ తాళ్లూరి రామారావు, ఉపాధ్యక్షులు పామర్తి కొండలరావు, ఎంపిటీసి వడ్లమూడి వెంకట్రావ్, మండల స్పెషల్ అధికారి, జిల్లా నెట్ క్యాప్ మేనేజర్ శ్రీనివాసరరావు, ఎంపిడివో కె.ప్రభాకర రావు, తహశీల్దార్ షకీరున్నీషాబేగం, డిసి ఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, జిల్లా టిడిపి కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు మరియు పలు వురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం గెలిచింది' ర్యాలీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేటరూరల్

మండలంలోని పోచంపల్లి, గౌరవరం గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జన్మభూమి మన ఊరు, ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గ్రామం లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహిం చారు. పోచంపల్లి గ్రామం లోని గ్రామసర్పంచ్ ముల్లంగి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెంబు చచ్చింది... ఆత్మ గౌరవం గెలిచింది అంటూ గ్రామాంలో మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో చెంబును అలం కరించి పాడేగట్టి ఊరేగించి బహిర్భూమి ప్రదేశంలో చెంబును సమాధి చేశారు. ఈ సంద ర్భంగా రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగం తప్పనిసరిగా వినియోగించుకో వాలని, బహిర్భూమికి బయటకు వెళితే జరిమానాలు విధిస్తా మన్నారు. కార్యదర్శులు జె వెంకటరమణ, మాధవి, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చెంబుకు పాడెగట్టి ఊరేగిస్తున్న నాయకులు

## జూదాలకు వ్యతిరేకంగా ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

**నూజివీడు:** సంక్రాంతిని పురస్కరించుకొని నిర్వహించే కోడి పందాలు జూదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరుతూ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు గురువారం నాడు ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-9 పోగ్రాం అధికారి వైవిజి. నూకేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రిపుల్‌ఐటీ క్యాంపస్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, పట్టణ పోలీసు శాఖ వారు ముద్రించిన బ్యానర్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. సంప్రదాయ ముసుగులో పేకాట, కోడిపందాలను విడనాడాలలని, వాటికి బదులుగా గ్రామాల్లో వాలీ బాల్, కబడ్డీ, క్రికెట్, షటిల్ వంటి క్రీడలను ప్రోత్సహించాలని నినాదాలు చేశారు. విద్యార్థులతో పాటు పట్టణ ఎస్ఐ సిహెచ్.రంజిత్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా మైదానంలో గత మూడ్రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు గురువారంతో ముగిశాయి. చివర్రోజు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఫైనల్‌లో కృష్ణా, నెల్లూరు జిల్లాల జట్లు తలబడగా నెల్లూరు జట్టు విజేతగా నిల్చింది. మూడవ స్థా నంలో చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలు కైవసం చేసుకున్నాయి. పోటీలు అనంతరం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి, తిమ్మారెడ్డి, ఎపిఎఫ్ఎ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యక్షులు సుధాకర్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలల నుండి పది జట్లు పోటీలలో తలబడగా నెల్లూరు జిల్లా అత్యంత ప్రతిభ కనబర్చి విన్నర్‌గా నిలిచినందుకు క్రీడాకారులను బాలిరెడ్డి అభినందించారు. ఈపోటీలకు సహ కరించిన వారికి అభినందనలు తెలిపారు. రెండవ స్థానంలో నిలిచ్చిన కృష్ణా జిల్లా జట్టును కూడా బాలి రెడ్డి అభినందించారు. నెల్లూరు తరుపున రెండు గోల్స్ సాధించిన సుధాకర్‌ను ప్రత్యే కంగా అభినందిం చారు. కృష్ణా జిల్లా జట్టుపై నెల్లూరు జిల్లా జట్టు 3-1 గోల్ తేడాతో విజయం సాధించింది. గెలు పొందిన క్రీడాకారులకు మెమోంటోతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ శాప్ డి ఎస్‌డిఓ, జిల్లా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


బాలిరెడ్డి నుండి కప్పు అందుకుంటున్న నెల్లూరు జిల్లా జట్టు


ప్రశంసాపత్రాలు అందుకుంటున్న రిఫరీలు

## పరిశోధన విద్యార్థి వైవా విజయవంతం

**మచిలీపట్నం :** కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో మొట్టమొదటిసారిగా పరిశోధన విద్యార్థి పబ్లిక్ వైవా విజయవంతంగా ముగిసింది. డాక్టర్ సి.ఎం.వినయ కుమార్ పరిశోధన పర్యవేక్షణలో భారతీయ సినిమాపై గ్లోబలైజేషన్ ప్రభావం, ఎంపిక చేసిన తెలుగు సినిమాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన జె.జనార్ధన్ తన పరిశోధన అంశాలను యూనివర్శిటీ క్యాంపస్‌లో జరిగిన సదస్సులో గురువారం వివరించారు. కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య డి.వి.ఆర్.మూర్తి, శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ పరిశోధన విషయాల నిపుణులు ప్రొఫెసర్ వి.సత్తిరెడ్డి సమక్షంలో పరిశోధన అంశాలను వివరించారు. గ్లోబలైజేషన్ ప్రభావంతో తెలుగు సినిమా పరిధి, నిర్మాణాల్లో వచ్చిన మార్పులు, తదితర అంశాల్లో వచ్చిన మార్పులను పరిశోధన విద్యార్థి వివరించారు. వీటిపై సంతృప్తి చెందిన నిపుణుల బృందం ఆ విద్యార్థికి పిహెచ్‌డి ప్రదానానికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా జర్నలిజం విభాగంలో మొట్టమొదటిసారిగా పిహెచ్‌డి పూర్తి చేయించిన పరిశోధకుడి గురువు డాక్టర్ సి.ఎం. వినయకుమార్‌కు వైస్‌చాన్సలర్ ఆచార్య ఎస్.రామ కృష్ణారావు, రిజిస్ట్రార్ డి.సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ ఆచార్య వై.కె.సుందరకృష్ణ అభినందనలు తెలిపారు.